వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 17, ఆగస్టు 2022 16 పేజీలు



## సామూహిక జాతీయ గీతాలాపన
# విజయవంతం

**పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం చేపట్టిన సామూహిక జాతీయగీతాలాపన కార్యక్రమం విజయవంతమైంది. అన్ని గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయగీతాన్ని ఆలపించారు. ఆయా గ్రామాల పంచాయతీ పాలకవర్గాలు, సిబ్బంది, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు. నిర్ధేశించిన సమయానికి అందరూ ఒక చోటుకు చేరుకోవాలని ఉదయమే పట్టణంలో మైక్ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు సెంటర్‌కు తరలివచ్చారు. పట్టణ పౌరులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మహిళలతో ఒక చోటుకు చేరుకుని గీతాలాపన చేశారు.

వివరాలు లోపలి పేజీల్లో





2 లో..

## అమరుల స్ఫూర్తితో ..
# పోరాటాలు సాగించాలి

**కేంద్రం నిధులతోనే పల్లెల అభివృద్ధి**

**అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్**

**పేదోళ్ల రాజ్యం రావాలి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

**పాలకుర్తి, ఆగస్టు16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన అమరుల ఆశయ సాధన కోసం పోరాటం సాగించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని విస్నూరు, పాలకుర్తి, తొర్రూరు, శాతాపురం మీదుగా యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా పాలకుర్తిలోని చౌరస్తాలో జరిగిన యాత్ర సభా వేదికలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి జరుగుతున్నాయని ఆయన అన్నారు. పల్లెప్రగతి, వైకుంఠధామాలు, రోడ్ల నిర్మానాలు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాగుతున్నాయని ఆయన అన్నారు. రైతుల ధాన్యం కేంద్రం కొనుగోలు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆయన







2 లో..

## ఇసుక లారీల ఓవర్ లోడ్‌పై..
# నిఘా పెంచాలి

**చెక్ పోస్ట్‌ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఇసుక లారీలపై మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు నిఘా పెంచాలని కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం జరుగుగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని ఇసుక రీచ్‌ల నుండి పోతున్న



2 లో..

## వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చొరవ చూపాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** జిల్లాలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా అధికారులు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య

# బీజేపీ, టీఆర్ఎస్ వర్గాల మధ్య ఘర్షణ

**బీజేపీ నాయకుడు కాచం గురుప్రసాద్‌కు గాయాలు**

**పరకాల- ప్రభాతవార్త:** పరకాల అసెంబ్లీ నియోజవకవర్గం పరిధిలోని బిజెపి, టిఆర్ఎస్ వర్గీయుల మధ్య గొడవ ఘర్షణకు దారితీసింది. ఈ సందర్భంగా దారి కాచిన టిఆర్ఎస్ పార్టీ వర్గీయులు





2 లో..

## అమరుల స్ఫూర్తితో పోరాటాలు సాగించాలి

(మొదటి పేజీ తరువాయి..)

విమర్శించారు. అమరుల త్యాగాలు చేసి తెలంగాణ సాధిస్తే కుటుంబ పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజాసంగ్రామ యాత్రతో కేసీఆర్ పునాదులు కదులుతున్నాయని, బీజేపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని దాడులకు బీజేపీ ఎప్పుడూ భయపడదని ఆయన అన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. చాకలి ఐలమ్మ, షేక్‌బందగీ, దొడ్డికొమురయ్య, ఠానునాయక్, బమ్మెర పోతన పాల్కురికిసోమనాథుడు, వాల్మీకి మహర్షిలు జన్మించిన ఈ గడ్డ పవిత్రమైనదని, ఈగడ్డపై నుంచే పోరాటం సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. పాలకుర్తి గడ్డపైన బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో దొరలపాలన సాగుతోందని పేదోళ్ల రాజ్యం వచ్చే వరకు పోరాటం ఆగదని ఆయన అన్నారు. పోలీసులు టీఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేయడం తగదన్నారు.

ఈ యాత్రలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, మోహన్‌రావు, సామ వెంకట్‌రెడ్డి, దొంగరి మహేందర్, బాలకృష్ణారెడ్డి, కమ్మగాని శ్రీకాంత్, డి.సంపత్, శ్రీనివాస్‌రెడ్డి, సోమయ్య, పాపారావు, గోపాల్‌రెడ్డి, సోమేశ్వర్, రవి పాల్గొన్నారు.

## ఇసుక లారీల ఓవర్ లోడ్‌పై నిఘా పెంచాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఇసుక లారీలుల ఓవర్ లోడ్‌తో పోకుండా సంబంధిత అధికారులు చెక్ పోస్టుల వద్ద చెక్ చేసి ఇసుక ఓవర్ లోడ్‌ను నియంత్రించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇసుక క్వారీల వద్ద ఖచ్చితంగా సిసి కెమెరాలు అమర్చాలని సిసి ఫుటేజీల ద్వారా ఓవర్ లోడ్ లారీలను గుర్తించాలని ఆయన తెలిపారు. ఇసుక లారీల కారణంగా జాతీయ రహదారిపై ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగాయని, వాటిని నియంత్రించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఫారెస్టు అధికారులతో సమన్వయం చేసుకొని అడిషనల్ కలెక్టర్, డీఆర్వో ఏటూరునాగారం వద్ద ఉన్న చెక్ పోస్టు దగ్గర లారీలను చెక్ చేయించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐటిడిఏ పిఓ ఏటూరునాగారం, భద్రాచలం పెసా కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక క్వారీల ఏర్పాటుకు ఫారెస్ట్ క్లియరెన్స్ తప్పతిసరి అని గోదావరి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో క్వారీలు రద్దు చేయాలని, పట్టా భూముల పర్మిషన్ కొనసాగించాలని వ్యవసాయశాఖ, ఇరిగేషన్, తహశీల్దారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్, డీఆర్ఓ కె. రమాదేవి, ఏడి మైనింగ్ రామాచారి, డిసిఓ సర్దార్ సింగ్, వెంకటాపురం తహసీల్దార్ నాగరాజు, వాజేడు తహసీల్దార్ లక్ష్మణ్, సంబంధిత శాఖ అధికారులు జిల్లా కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రామరాజ్యాన్ని తీసుకొచ్చి తీరుతాం

### కేసీఆర్ రాక్షస పాలన బొందపెట్టడానికే ప్రజాసంగ్రామ యాత్ర
### ఢిల్లీలో కేసీఆర్ మందుతాగి దీక్షచేసినట్లు నిరూపిస్తా
### కేసీఆర్‌కు తెలిసిందల్లా క్లౌడ్‌బరస్ట్.. జఫర్‌సన్ మాత్రమే

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రసభలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ టీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌పై మరోసారి విరుచుకపడ్డారు. తెలంగాణలో రాక్షసపాలన కొనసాగుతుందని, శ్రీరాముడి వారసుల పార్టీ బీజేపీ అని ఆయన అన్నారు. పాలకుర్తిలో రాక్షసరాజ్యం నడుస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలకుర్తిలో పేదోళ్ల రాజ్యం రావాలని, బీజేపీని అడ్డుకోవాలని చూసినవారిని నేను అడుగుతున్నా బమ్మెర పోతన సమాధిని స్మృతివనం చేస్తానన్నారు చేశారా..? ఇంటికో ఉద్యోగం, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, రైతులకు రుణమాఫీ, దళితులకు మూడెకరాలు పంపిణీ చేశారా... కేసీఆర్ లుచ్చా రాజకీయాలు చేస్తూ బీజేపీ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నారన్నారు. టీఆర్ఎస్ నేతలకు సవాల్ విసురుతున్నా... తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ మందుతాగాడాని నిరూపిస్తా.. కేసీఆర్‌కు మందుపోసింది ఎవరో కూడా చెబుతా... దమ్ముంటే నా సవాల్ స్వీకరించాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్, ఎంఐఎం రెండుపార్టీలు ఒక్కటే, రాక్షస రాజ్యంపోయి రామరాజ్యం రావాలి. పేదల సంక్షేమంకోసమే ప్రజాసంగ్రామ యాత్ర చేస్తున్నా. 1400అమరవీరుల త్యాగాల వల్లనే తెలంగాణ వచ్చింది.. కేసీఆర్ వల్ల రాలే, కేసీఆర్‌కు ఏం తెలుసు సమాఖ్య స్ఫూర్తి గురించి.. క్లౌడ్‌బరస్ట్, జఫర్‌సన్ గురించి మాత్రమే తెలుసు. ప్రజలకు చిప్పచేతికి ఇచ్చాడు జీతాలు ఇస్తలేడు. ఎనిమిదేళ్లలో ఎన్నికొత్తరేషన్ కార్డులు, ఎన్ని పెన్షన్లు ఇచ్చారు...? కేంద్రం నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి జరిగింది... పాలకుర్తిలో కూడా నిజాం రాజ్యమే నడుస్తుంది అందుకే షాపులను బలవంతంగా బంద్ చేయించారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇక్కడి సీపీ టీఆర్ఎస్‌పార్టీలో జాయిన్ అయ్యి ఏదైనా పదవితీసుకోవాలే.. పోలీసులను పెట్టి షాపులను బంద్ చేయిస్తారా..? పోలీస్ కమిషనర్‌కు సిగ్గుండాలి.. సీపీకి దమ్ముంటే కేసీఆర్ దగ్గర పోలీసుల సంక్షేమంపై మాట్లాడాలి. టీఆర్ఎస్‌పార్టీ మోచేతి నీళ్లు తాగుతున్న పోలీస్ కమిషనర్ పోలీసు వ్యవస్థకే కళంకం తెచ్చాడని విమర్శించారు. కల్వకుంట్ల రాజ్యాంగాన్ని బొందపెట్టడానికే బీజేపీ ప్రజాసంగ్రామ యాత్ర చేపట్టిందంటూ బండి సంజయ్‌కుమార్ అన్నారు.

## సీఎం కేఆర్‌ను, మంత్రి దయాకర్‌రావును విమర్శించే అర్హత బండిసంజయ్‌కి లేదు

**పాలకుర్తి, ఆగస్టు16, ప్రభాతవార్త:**

రాష్ట్రాన్ని నిరంతరం అభివృద్ధిపథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌ను పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును విమర్శించే అర్హత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కి లేదని తెరాస మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని టీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకునేందుకు సీఎం కేసీఆర్ ఉద్యమాల ద్వారనే సాధించారని అన్నారు. మంత్రి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు 25కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ శ్రీనివాసరావు, మండల పార్టీ కార్యదర్శి ఎం.ఎల్లయ్య, మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, బాలునాయక్, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సర్వర్‌ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఉత్తమ వాలంటీర్ అవార్డు పొందిన అనిల్ ముదిరాజ్

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు16, ప్రభాతవార్త:**

భారత స్వాతంత్ర వజ్రోత్సవ సంబరాలలో భాగంగా వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో ఎంబీఎ చేస్తున్న మండలంలోని శివునిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి పిట్టల అనిల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, ప్రభుత్వవిప్ దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా ఉత్తమ వాలంటీర్ సేవాపథకం అందుకున్నారు. జాతీయ సేవాపథకంలో ఐదు సంవత్సరాలుగా చేస్తున్న సేవకు గాను జిల్లాస్థాయిలో ఉత్తమ వాలంటీర్‌గా ప్రోత్సాహక పథకం అందుకున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని అనిల్ తెలిపారు. జాతీయ సేవా పథకంలో పిట్టల అనిల్‌జాతీయస్థాయిలో రెండు క్యాంపులు, రాష్ట్రస్థాయిలో నాలుగు, యూనివర్శిటీ స్థానిలో తొమ్మిదిక్యాంపులు, జిల్లాస్థాయిలో పదిహేను క్యాంపులు, స్వచ్ఛభారత్, అవేర్‌నెస్ ర్యాలీ, హరితహారం, బ్లడ్ డొనేషన్, పలురకాల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో జాతీయ సేవాపథకం వాలంటీర్‌గా గత మూడుజాతరలకు సేవ చేశారు. ఈసందర్భంగా వాగ్దేవి కళాశాల చైర్మన్ డాక్టర్ సిహెచ్.దేవేందర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.వాహినిదేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ఎ.శేషాచలం, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హరేందర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ.రజిన్‌కుమార్ తదితరులు మంగళవారం అనిల్‌ను అభినందించారు.

## వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఎక్కువగా ఉండాలని, సకల సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని, విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న వసతి గృహాలలో పెంచే విధంగా చర్యలు చేపట్టి, కొన్ని వసతి గృహాలలో 50 శాతం కూడా లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. భోజన వసతి, చదువుతున్న విధానం, సౌకర్యాలు అంశాల వారిగా పరిశీలన చేసి విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఎంపీడీవో తహశీల్దార్లు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ జిల్లా ఇంచార్జి అధికారి సన్యాసయ్య, సీనియర్ అసిస్టెంట్ పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ, టీఆర్ఎస్ వర్గాల మధ్య ఘర్షణ

(మొదటి పేజీ తరువాయి..)

మూకుమ్మడిగా దాడి చేశారు. ఈ సంఘటనలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చెందిన కాచం గురుప్రసాద్‌కు గాయాలయ్యాయి. ఆయన పరకాలలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోషల్‌మీడియాలో టిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వచ్చిన వార్తలను జీర్ణించుకోలేక బిజెపి పార్టీయే దానిని ప్రచారం చేస్తోందని కక్షతో సుమారు పది మంది టిఆర్ఎస్ వర్గీయులు గురుప్రసాద్‌పై దాడికి పాల్పడ్డారని ఆ పార్టీ వర్గీయులు చెబుతున్నారు. ఇటీవల చోటు చేసుకుంటున్న సంఘటనలతో రాజకీయ రణక్షేత్రం రంగుపులుముకుంటూ కురుక్షత్రాన్ని తప్పించే రోజులు రానున్నాయని జనం భయపడుతున్నారు.

## దబ్బకుంటపల్లి విద్యార్థులకు యూనిఫాం అందచేత

**బచ్చన్నపేట, ఆగస్టు16, ప్రభాతవార్త:**



దబ్బకుంటపల్లి ప్రాథమికోన్నతపాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి గ్రామ సర్పంచ్ ముక్కెర కరుణాకర్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు టై,బెల్ట్, ఐడీకార్డు, షూ, యూనిఫాం అందించారు. ఈకార్యక్రమానిక ముఖ్య అతిథిగా సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ దేశానికి పట్టుగొమ్మలు ప్రభుత్వ పాఠశాలలు, అందులో చదివే విద్యార్థులని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యతప్రతీ పౌరుడిపై ఉందన్నారు. వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన క్రీడలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ సహకారం, రోటరిక్లబ్ మేడ్చల్ సహాయంతో బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నం, ఉపాధ్యాయులు గొట్టెకనకయ్య, రఘుమూర్తి, ప్రవీణ్, రజిత పాల్గొన్నారు.

**-బండనాగారంలో విద్యార్థులకు ఆటవస్తువుల పంపిణీ**

మండలంలోని బండనాగారం గ్రామంలో గ్రామసర్పంచ్ శివరాత్రి కవిత రాజనర్సయ్య, ఉపసర్పంచ్ బత్తిని రాజలింగం, వార్డుసభ్యుల ఆధ్వర్యంలో యుపీఎస్ స్కూల్ హెచ్ఎం లక్ష్మయ్య సమక్షంలో పిల్లలకు ఆటవస్తువులను అందచేశారు. సర్పంచ్ శివరాత్రి కవిత మాట్లాడుతూ పిల్లలక చదువుతోపాటు ఆటలు ఆడడం వల్ల ఎంతో మానసికంగా, శారీరకంగా పెరుగుదల ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్, కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# హత్య కేసులో 10 సం॥లు కఠిన కారాగార శిక్ష

## వెయ్యి రూపాయల జరిమానా విధింపు.. సంచలనమైన తీర్పు ఇచ్చిన జిల్లా కోర్టు

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** హత్యకేసులో నిందితులపై 10 సం॥ల కఠిన కారాగార శిక్షతో పాటు వెయ్యిరూపాయల జరిమానా విధిస్తూ మంగళవారం జిల్లా ప్రధాన జిల్లా సెషన్స్ జడ్జి సంచలనమైన తీర్పు వెలువరించింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మహబూబాబాద్ డిఎస్పీ తెలుపుతూ 15-10-2009 సం॥లో మహబూబాబాద్ మండలం, మాధవాపురం గ్రామానికి చెందిన గువ్వల భిక్షంతో పాటు మరికొంతమందిపై మారణాయుధాలతో దాడిచేసిన సంఘటనలో గువ్వల భిక్షం మరణించడం జరిగింది. ఈ హత్యకేసులో ప్రధాన నిందితులైన అదే గ్రామానికి చెందిన బొబ్బ వెంకట్ రెడ్డి, బొబ్బ అశోక్‌లకు 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి పి. వసంత్ తీర్పు వెలువరించడం జరిగింది. ఈ తీర్పుతో తప్పు చేసినవారెవ్వరూ చట్టం నుండి తప్పించుకోలేరని ఋజువైంది. న్యాయవ్యవస్థపై, పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగిస్తూ తీర్పు రావడం పట్ల మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు, సమాజంలో ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ కేసును ఛేధించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుకమారి వెంకటేశ్వర్లు సాక్ష్యులను కోర్టు ముందు ప్రవేశపెట్టిన సిడిఒపిసి అశోక్ రెడ్డి, ఎస్సై రాము, సిఐ రవికుమార్‌లను ఎస్పీ శరత్‌చంద్ర పవార్ రివార్డుతో సత్కరించడం జరిగిందన్నారు.

## గ్రామీణ పేదిరక నిర్మూలనకు

# ప్రణాళికలు రూపొందించాలి

### డిఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని

**రాయపర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో పేదిరక నిర్మూలన కోసం పేదల అవసరాలను గుర్తించి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు తగిన పక్కా ప్రణాళికలు రూపొందించుటకు వీవోల ప్రతినిధులు గ్రామైఖ్య సంఘాల వీవోఏ సహాయకులు కృషి చేయాలని డీ(నాన్‌ఫామ్‌విభాగం) జిల్లా ప్రాజె మేనేజర్‌భవాని అన్నారు. మండల కేంద్రంలో బృందావన ఎంఎస్ మహిళా మండల సమైక్య కార్యాలయంలో వీవో ప్రతినిధులకు సహాయకులకు జీపీడీపీ గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీపీఎం భవాని, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 2 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో లైన్ డిపార్ట్‌మెంట్ల సిబ్బంది సమన్వయ సహకారంతో వీపీఆర్‌పి ప్రణాళికలు గాంధీ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే గ్రామ సభల్లో



సమర్పించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జీపీడీపీ ప్రణాళికలను ఆన్‌లైన్లో నమోదు చేసే విధానాన్ని ఏపీఎం, సీసీలు, వీవో ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వేణు, మండల సమైక్య ప్రతినిధులు సమ్మక్క, లత, వీవో ప్రతినిధులు ఎడ్ల అరుణ్, ఎద్దు రజిత, శ్రావణి, తాళ్లపెల్లి సంధ్య, వీవోఏలు తక్కళ్లపెల్లి శోభ, పద్మ, రోజా, రమ్య, స్రవంతి, జ్యోతి, కే.రమాదేవి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా బహుకరణ



**జఫర్‌గడ్, ఆగస్టు16, ప్రభాతవార్త:**

మండలంలోని కూనూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు గ్రామానికిచెందిన స్వచ్ఛంద సేవకుడు పల్లెరాజిరెడ్డి పదివేల విలువైన బీరువాను ప్రధానోపాధ్యాయులుపర్వేజ్‌కు అందచేశారు. తాత-నానమ్మ పల్లెకృష్ణారెడ్డి-చిలకమ్మల జ్ఞాపకార్థం బీరువాను పాఠశాలకు అందచేసినట్లు తెలిపారు. గతంలో కూడా పాఠశాలకు వంటపాత్రలు, స్టడీమెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా పల్లెరాజిరెడ్డి సేవలను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎల్లాచారి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, ప్రభాకర్, స్వరూపరాణి పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులుపంపిణీ చేసిన ఎమ్మెల్యే



**లింగాలఘణపురం, ఆగస్టు16, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య లింగాలఘణపురం మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇటీవల లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంలో విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన అనంతోజు ఉదయచారి, అనంతోజు స్వాతి కుటుంబ సభ్యులకు విద్యుత్ శాఖ ద్వారా వచ్చిన రూ.5లక్షల విలువైన చెక్కులను మరణించిన వారికుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, దిశకమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, మండల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## భారత వజ్రోత్సవాల

## వైభవాలను ఆవిష్కరించిన కవిసమ్మేళనం



**జనగామ, ఆగస్టు16, ప్రభాతవార్త:**

స్వతంత్ర భారత దినోత్సవాల వైభవాన్ని కవిసమ్మేళనం అద్భుతంగా ఆవిష్కరించిందని ఆర్డీవో మధుమోహన్ అన్నారు. మంగళవారం ఎన్ఎంఆర్ గార్డెన్ స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలను పురస్కరించుకుని జిల్లా పౌరసంబంధాల అధికారి ఆధ్వర్యంలో కవిసమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవులు స్వతంత్ర భారత వజ్రోత్సవాల వైభవాన్ని తమ కవితల ద్వారా ఆవిష్కరించారు. ఈ కవిసమ్మేళనంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల పాట ఆవిష్కరణ కార్యక్రమం ఆర్డీవో చేతులమీదుగా జరిగింది. కవిసమ్మేళనంలో కవి, సాహిత్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరచారి స్వయంగా రచించి గానం చేసిన స్వతంత్ర భారత వజ్రోత్సవాల పాటను సవికులను అలరింపచేసింది. ఈపాటకు సంగీతాన్ని చిలుమోజు సాయికిరణ్ అందించగా, ప్రజాకళాకారులు జి.కృష్ణ సహకారం అందించారు. జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో డీపీఆర్వో కలువల శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 42మంది కవులు పాల్గొనగా జిల్లా అధికారులు, సిబ్బంది సాహిత్య అభిమానులు, కళాకారులు పాల్గొన్నారు.

# ట్రైసైకిల్ పంపిణీ



**బచ్చన్నపేట, ప్రభాతవార్త:** 75వ సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఎన్పీఆర్‌డి ఇండియా ఆధ్వర్యంలో హీరింగ్ మిషన్స్, ట్రైసైకిల్ పంపిణీకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, కలెక్టర్ శివలింగయ్య, డీడబ్ల్యువో పీడీ జయంతి తోపాటు ఎన్పీఆర్‌డి ఇండియా జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టికిషన్, జనగామ జిల్లా కోశాధికారి పి.అమరేశ్వర్, లబ్ధిదారులు మధుగాని బాలసిద్దులు, అంజిరెడ్డి, మమత, ప్రవల్లిక, సంపత్‌రాజు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

**గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

విద్యుద్ఘాతానికి గురై దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో మంగళవారం జరిగింది. తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన బానోతు ఇస్తారికి చెందిన దుక్కిటెద్దు మంగళవారం వ్యవసాయభూముల వెంట మేతకై వెళ్లిన క్రమంలో అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన తీగలకు తగిలి విద్యుద్ఘాతానికి గురైందని తెలిపారు. తమ వ్యవసాయానికి సహకరించే దుక్కిటెద్దు మృతి చెందడంతో ఇస్తారి కుటుంబం బోరున విలపించింది. కాగా మృతి చెందిన దుక్కిటెద్దు విలువ సుమారు రూ.60వేలు ఉంటుందని, ప్రభుత్వం సదరు రైతును ఆదుకోవాలని సర్పంచ్ దారావత్ సరితబాలాజి విజ్ఞప్తి చేసారు.

## అక్రమ మద్యం కేసులో

# ముగ్గురు నిందితుల అరెస్టు



**వరంగల్ క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

అక్రమ మద్యం విక్రయిస్తున్న ముగ్గురు బెల్ట్ షాపుల విక్రయదారులను ఇంతేజార్‌గంజ్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 23410ల విలువ చేసే మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వివరాలుమంగళవారం వరంగల్ ఏసీపీ కలకోట గిరికుమార్ పాత్రికేయుల సమావేశంలో వెల్లడిస్తూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అక్మీపురం, వరంగల్ ఏరియాలో పెట్రోలింగ్ చేయుచుండగా, అంబి సదానందం, అంబి సురేష్, అంబి లతలు బెల్టు షాపులలో మద్యం అమ్మడానికి సంచులలో మద్యం సీసాలు తీసుకొని వెళ్తుండగా వారిని తనిఖీ చేసి వారి వదనద నుంచి అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసామన్నారు. అనధికార బెల్ట్ షాపులు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యక్రమాలు ఎవరి దృష్టికి వచ్చినా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## సాహిత్య అకాడమి

## అవార్డు అందుకున్న బట్టు సాంబయ్య

**నల్లబెల్లి, ఆగస్టు 16,ప్రభాతవార్త**

మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, సామాజిక వేత్త బట్టు సాంబయ్యకు సాహిత్య సంస్కృతిక అకాడమి అవార్డును ఉత్తమ సామాజిక సేవాగా గుర్తించి అందించినట్లు కార్యక్రమ నిర్వాహకులు ఒక ప్రకటణలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేష్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణంలో గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 21వ వార్షికోత్సవ, 75వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా సామాజిక ఉద్యమకారులకు కవులకు, సాహితివేత్తలకు ఈ అవార్డులను ప్రధానం చేయడం జరిగిందని అందులో భాగంగా తెలంగాణలోని వరంగల్ జిల్లాకు చెందిన బట్టు సాంబయ్యను గుర్తించి ఈ అవార్డును ఉత్సవ కార్యక్రమంలో సీని హాస్యనటులు గౌతమరాజ్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామకృష్ణ, రంగస్థల నటలు వేముల హరిజిత్, అయ్యాగుప్తా, ఏపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ హాస్యనటిని పురస్కార గ్రహిత ప్రేమ్‌దుర్గారావు, బ్రహ్మానందం తదితరులు పాల్గొనగా తనకు అవార్డును అందించిన అకాడమి నిర్వాహకులకు బట్టు సాంబయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అరుదైన అవార్డును అందుకున్న బట్టు సాంబయ్యను మండల ప్రజలు అభినందించారు.






# యూత్ జూడో బూత్ జూడో పోస్టర్ ఆవిష్కరణ

<u>పర్వతగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త</u>

కాంగ్రెస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యూత్ జూడో బూత్ జూడో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాలల్లోని డివిజన్లలో గ్రామంలో ఎన్ని బూత్‌లు ఉన్నాయో అన్ని బూత్‌లలో, బూత్ స్థాయి యువజనకాంగ్రెస్ కార్యకర్తలను తయారు చేయడమే యూత్ జూడో బూత్ జూడో యొక్క ముఖ్య ఉద్దేవమన్నారు. ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. బూత్ స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి న్యాయం జరిగే



విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్,యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా కార్యదర్శి బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ వర్దన్నపేట నియోజకవర్గ ప్రధానకార్యదర్శి తరుణ్, యూత్ కాంగ్రెస్ వర్దన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తరుణ్, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉడుతల కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు నీరటి ప్రశాంత్, పిట్టల లోకేష్, ఎనుగల్లు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, మురళి,మల్లేతండా గ్రామపార్టీ అధ్యక్షులు భూక్య శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు వెంకన్న, గుగులోతు గణేష్, తూర్పుతండా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి, కొంకపాక దేవా, మూడుతండా కాంగ్రెస్ అధ్యక్షులు మూడు దేవా, ఉపాధ్యక్షులు మాలోతు సుమన్, గుగులోతు దేవా తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల నాన్‌టీచింగ్ స్టాఫ్ ఎంపికలో అవకతవకలు



<u>పర్వతగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త</u>

పర్వతగిరి మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులు ఎంపిక ప్రక్రియలో పూర్తిగా అవకతవకలు జరిగాయని ప్రజాప్రతినిధులు వత్తిళ్ళ మేరకు ఏకపక్షంగా వ్యవహరించి ఎంపిక చేసారాని ఈ నియామక ప్రక్రియను వెంటనే రద్దు చేసి ఎంపిక ప్రక్రియను తిరిగి చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ వర్దన్నపేట నియోజకవర్గ కమిటి నాయకులు మరియు బహుజన విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంపిడివోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ఒత్తిళ్లకు లొంగి అర్హత ఉన్నవారిని పక్కనపెట్టడం ఏంటని అధికారులని ప్రశ్నించారు. ఈ ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా లోపించిందని ఎంపిక ప్రక్రియ తిరిగి చేపట్టి అర్హులైన వారికి న్యాయం చేయాల వారు డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని బాదితలందరితో కలెక్టర్ దృష్టికి కూడతీసుకెళ్తమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు జిల్లా ఇంచారి మాదారపు రవికుమార్, వర్దన్నపేట నియోజవర్గ ఇంచార్జి దామెర పరమేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జిల్లా రామేష్‌బాబు,నాయకులు వనం మహేందర్, జన్ను భరత్,ఐత సాయిలు, ముఖేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పొంగిన దేశభక్తి.. సామూహిక జాతీయగీతాలాపన

<u>పరకాల, ఆగస్టు 16,ప్రభాతవార్త</u>

భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామూహిక జాతీయగీతాలాపనకార్యక్రమం పరకాల పట్టణంలో విజయవంతమైంది. బస్టాండ్ చైరస్తాలో ఏర్పాటు చేసిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం పరకాల పోలీసులు, మున్సిపల్ ఆధ్వర్యంలో దేశభక్తి ఉప్పొంగేలా కన్నుల పండుగగ జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం ప్రాణాలర్పించిన వారిని వారి కృషిని కారణాలను నేటి యువత క్షున్నంగా తెలుసుకోవాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.





అనంతరం పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధులు పంఇట్ జవహార్‌లాల్ నెహ్రూ మహాత్మాగాంధీ చరిత్రను నేటి తరానికి తెలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందుకోసం అన్ని థియేటర్లలో మహాత్మాగాంధీ, సినిమాను ప్రదర్శిస్తున్నామని చెప్పారు. మున్సిపల్ చైర్మన్‌సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ 8 సంవత్సరాల తెరాస పాలనలో వెనకబడిన తెలంగాణ అభివృద్ధి సాధించి యువత దేశానికి దుక్సూచిగా నిలిచిందని గుర్తు చేశారు. భారతదేశాన్ని గొప్ప దేశంగా తీర్చిదిద్దేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. మనిషి మనిషి మధ్య మానవత్వం ప్రేమ సహృదాృవ వాతావరణం నెలకొన్నప్పుడే శాంతిభద్రతలు సహృద్భావ వాతావరణం నెలకొన్నప్పుడే శాంతిభద్రతలు సాధ్యపడతాయన్నారు. అప్పుడే భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి,సిఐ పుల్యాల కిషన్, ఎస్ఐలు ప్రశాంత్‌బాబు, శివకృష్ణ, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ మహిళా నాయకురాలి జన్మదిన వేడుకలు



<u>పరకాల, ఆగస్టు 16, ప్రభాతవార్త</u>

మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ టిఆర్ఎస్ మహిళా నాయకురాలి వెలిశెట్టి శారద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల సమక్షంలో శారదా బర్తడే కేక్ కట్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిలాలని వారు ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, మహిళా నాయకురాళ్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అండతోనే దాడులు...

<u>పరకాల, ఆగస్టు 16, ప్రభాతవార్త</u>

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అండతోనే బిజెని నేతలపై టిఆర్ఎస్ నాయకులు దాడులు చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్‌ఆరోపించారు. పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురుప్రసాద్‌పై టిఆర్ఎస్ నేతల దాడికి నిరసనగా మంగళవారం సాయంత్రం బస్టాండ్ చౌరస్తాలో బిజెపి నాయకులు రాస్తారోక నిర్వహించారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్, పోలీసులు



డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అండ చూసుకొని, పోలీసుల సపోర్ట్‌తో బిజెపి నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు టిఆర్ఎస్ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాచం గురుప్రసాద్ టార్గెట్‌గా టిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ దాడులకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బాధ్యత వహించాలన్నారు. పోలీసులు అధికార పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకొని ఇకపై ఇలాంటి జరగకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి పెసరు విజయచందర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆర్‌పి. జయంత్‌లాల్, కొలనుపాక భద్రయ్య, మామిళ్లపల్లి సారంగపాణి, రాజవీర్, ఎర్రం రామన్న తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ సత్యనారాయణకు సన్మానం

<u>రాయపర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త</u>



విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభను కనబర్చినందుకు తహసీల్దార్ కుసుమ సత్యనారాయణకు స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు రావడంతో మంగళవారం రాయపర్తి టిఆర్ఎస్ నాయకులు ఘనంగా శాలువా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, టిఆర్‌శ్రీస్ నాయకులు బిల్లా సుభాష్‌రెడ్డి, గ్రామ పార్టీ అద్యక్షులు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందురామ్, యాదవ్, ముఖ్యనాయకులు మల్యాల నర్సింహమూర్తి ఉబ్బని సింహాద్రి పాల్గొన్నారు.

# ప్రేమ్‌చందర్‌రావు జన్మదిన వేడుకలు



<u>రాయపర్తి, ఆగస్టు 16, ప్రభృాతవార్త</u>

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తనయుడు ప్రేమ్‌చందర్‌రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఇక్కడ బస్టాండ్ ఆవరణంలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్‌లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూస మధు, మచ్చ లక్ష్మినారాయణ, ఎండి.నయీమ్, గబ్బెట బాబు, మత్తడి సాగర్‌రెడ్డి, గారే నర్సయ్య, బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, మునవత్ వెంకన్న, సుభాష్, ఎండి.గుంశావలి, ఎండి.ఉస్మాన్, ముద్రబోయిన సుధాకర్, చందురామ్, సంకినేని ఎల్లస్వామి, బల్లెం యాదగిరి, దాసరి శ్రీనివాస్, గుడ్ల గురునాథం, ఐత సంపత్, సింహాద్రి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# సామూహిక జాతీయగీతాలాపన

<u>రాయపర్తి, ఆగస్టు 16, ప్రభాతవార్త</u>



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సామూహిక జాతీయ గీతాఆలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు వేలాదిగా తళివచ్చారు. ప్రయాణికులు ఎక్కడి వారు అక్కడే ఆగి జాతీయ జెండాకు సెల్యూట్ చేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, రైతుబంధు మండల సమన్వయ సమితి అధ్యక్షులు ఆకుల సురేందర్‌ూవు,సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసిలు బిల్లా రాధిక, సుభాష్‌రెడ్డి, ఐత రాంచందర్, స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిడివో కిషన్, ఏపీవో కుమారస్వామి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుందూరు రాంచంద్రారెడ్డి, వివిధగ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా జనగణమణ గీతాలాపన

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ: 75వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం అంబేద్కర్ సెంటర్ సర్కిర్ ప్రాంతంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని దిక్కులు పెక్కుటిల్లేలా సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, జెడ్పీ చైర్మన్ డా॥ సుధీర్ కుమార్, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితా యాదవ్, జిల్లా సిపి తరున్ జోషి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, గ్రేటర్ మున్సిపల్ నగర కమీషనర్ ప్రావీణ్య, సెంట్రల్ జోన్ డిసిపి అశోక్ కుమార్, అదనపు డీసీపీలు వైభవ్ గైక్వాడ్, పుష్పా, సంజీవ్, సురేష్, ఏసీపీలు, కిరణ్ కుమార్, ప్రతాప్ కుమార్, జితేందర్ రెడ్డి, నాగయ్య, సురేందర్, పలుశాఖల అధికారులు, సిఐలు, ఎస్సైలు, విద్యార్థులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








# కేయూ పోలీసుల ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన



నయీమ్ నగర్, ఆగస్టు 16, ప్రభాతవార్త: వరంగల్ సీపీ తరుణ్‌జోషి ఆదేశానుసారం కేయూ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఉన్న కేయూక్రాస్ రోడ్డవద్ద 75వ స్వతంత్ర వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలలో భాగంగా మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోభాగంగా జాతీయ గీతాలాపనకు ముందురాష్ట్ర కళాబృందంకు చెందిన దార దేవేందర్, ఇతర కళాకారుల ఆధ్వర్యంలో ప్రజలనుజాతీయ గీతాలు ఆలపిస్తూ చైతన్యం చేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు భారీగా హాజరయ్యారు. అలాగే భరతమాత, గాంధీ, సుభాష్‌చంద్రబోస్, బీఆర్.అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, ఇతరస్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ 58వ బెటాలియన్‌కు చెందిన పారామిలటరీ బలగాల కవాతు ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. బీమారంలోని మిలటరీ ట్రెనింగ్ అకాడమికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ సోద కిరణ్, స్థానిక ప్రజలు ఆటోయూనియన్ కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జాతీయగీతం ప్రారంభించడానికి ముందు కేయూ క్రాస్‌రోడ్డు కూడలి వద్ద ఉంచిన భారతదేశ చిత్రపటం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. జాతీయ గీతాలాపన అనంతరం చాలామంది భారతదేశ చిత్రపటం ముందు నిలబడి సెల్ఫీలు దిగి తమ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో కేయూసి పీఎస్ సీఐ పి.దయాకర్, ఎస్ఐ సంపత్, రాజ్‌కుమార , కెయు పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేయూ ఇంజనీరింగ్ కళాశాలలో నూతన ఎన్ఎస్ఎస్విభాగం ఏర్పాటు




ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 16, ప్రభాతవార్త: విద్యార్థి దశనుంచేసేవా తాత్పరత నేర్చుకోవాలని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవాపథకంనూతన యూనిట్‌లను ప్రారంభిస్తు వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. వాలంటీర్‌లలో సేవా ధృక్పథం అలవాటు చేయవలసిన బాధ్యత ప్రోగ్రాం ఆఫీసర్‌లపై ఉంటుందని, ఇంజనీరింగ్ విద్యార్థులు చాలా భిన్నంగా సేవా కార్యక్రమాలుచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.మల్లారెడ్డి, జాతీయసేవా పథకం సమన్వయ అధికారి డాక్టర్ ఈసం నారాయణ, వైస్‌ప్రిన్సిపాల్ ఆసిం ఇక్బాల్, డాక్టర్ వి.మహేందర్, రాజేశ్వరి పాల్గొన్నారు.

# కేయూలో దళితవిద్యార్థి మేధావులనిరసన



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 16, ప్రభాతవార్త: కేయూ లైబ్రరీ ప్రాంగణంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలకు దళిత విద్యార్థి మేధవులు నిరసన వ్యక్తంచేశారు. మునుగోడులో జరిగినటువంటి బహిరంగ సభలో అద్దంకి దయాకర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఉద్దేశిస్తు మాట్లాడిన మాటలకు అద్దంకి దయాకర్ పత్రికా ముఖంగా క్షమాపణ చెప్పడం జరిగిందని, కానీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్షమాపణ సరిపోదు అద్దంకి దయాకర్‌ను పార్టీనుంచి శాశ్వతంగా సస్పెండ్ చేస్తే తప్ప నేను మునుగోడులోప్రచారం చేయను అని కాంగ్రెస్‌పార్టీకి హెచ్చరిక చేయడం జరిగిందని అంటే వెంకట్‌రెడ్డి దృష్టిలో దళితులు మాట్లాడకూడదని, ఏ విషయాన్ని వ్యతిరేకించకూడదని దళితులను అవమానపరిచే విధంగా మాట్లాడడం అనేక సందర్భాల్లో జరిగిందన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అద్దంకి దయాకర్‌కే కాదు యావత్ తెలంగాణ దళిత సమాజానికి క్షమాపణ చెప్పిన తరువాతనే ఈప్రజల్లో తిరగాలని లేకపోతే ఎక్కడికక్కడ గ్రామాలలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకుంటామన్నారు. సమావేశంలో విద్యావంతుల వేదిక కన్వీనర్ డాక్టర్ గజ్జల మల్లేశ్, ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మందనరేష్, డాక్టర్ వంగాల సుధాకర్, ఎంఎస్ఎఫ్ కేయూ మంద భాస్కర్, విద్యార్థిసంఘాలనాయకులు పాల్గొన్నారు.

# సంజయన్న పాదయాత్రకు భంగం కలిగిస్తే ఇండ్లను ముట్టడిస్తాం

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పుప్పాల రజనీకాంత్



నయీమ్ నగర్, ప్రభాతవార్త: దేవరుప్పులలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయన్న పాదయాత్రపై టీఆర్ఎస్ దుండగులు రాళ్లు,కర్రలతో ఒక పథకం ప్రకారం దాడిచేయడం యావత్ తెలంగాణ ప్రజలు గమనించారని హన్మకొండ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పుప్పాల రజనీకాంత్ ఒక ప్రకటనలో అన్నారు. అసలు పాదయాత్రలోకి టీఆర్ఎస్‌పార్టీ వాళ్లుఎలా వచ్చారని, దాడి జరుగుతుందని ముందే హెచ్చరించినా పోలీసుల బందోబస్తు ఎందుకు పెంచలేదని, టీఆర్ఎస్ కార్యకర్తలను ముందుస్తు అరెస్టులు ఎందుకు చేయలేదు. ఒక జాతీయ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర అధ్యక్షుడికి బందోబస్తు నిర్వహించడంపై ఇంత నిర్లక్ష్యమా అని విమర్శించారు. ఇక్కడ ప్రభుత్వం, పోలీసులు కలిసే ఒక పథకంప్రకారం దాడిచేయించారని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, ఇంకా ఒకసంవత్సరం ఈ ప్రభుత్వం ఉంటుందని, ఇలాంటి పరిణామాలకు కారణమైన వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఇకముందు ఇలాంటి దాడులు చేస్తే మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని, పోలీసులు టీఆర్ఎస్‌తో కుమ్మక్కై నిర్లక్ష్యం వహించినా, ప్రేక్షకపాత్ర వహించినా పోలీస్ కమిషనరేట్ ముట్టడిస్తాం అని పుప్పాల హెచ్చరించారు.

# ఘనంగా ఆర్ట్స్ కళాశాలలో వజ్రోత్సవ వేడుకలు




ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 16, ప్రభాతవార్త: హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వజ్రోత్సవ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సాధించి 75సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వజ్రోత్సవ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం ముఖ్యంగా ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, ఇది జాతికే గర్వకారణమన్నారు. మంగళవారం రోజున కళాశాల భవనం ముందు సామూహిక గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్టర్ కిష్టయ్య, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులుపాల్గొన్నారు.

# రామవరం గ్రామంలో సన్మాన వేధిక

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నర్సంపేట మండల రామవరం గ్రామంలో సన్మాన వేదిక ఏఎన్ఎం ఆశా వర్కర్ అంగన్‌శాడి టీచర్స్ ఆయా గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం గ్రామ సర్పంచ్ కొడారి రవి లక్నెపెల్లి సర్పంచ్ గొడిశాల రాంబాబుకార్యదర్శి అనిత, రామవరం పంచాయతీకార్యదరి విరేష్‌కుమార్,వార్డు నెంబర్ కుమారస్వామి, కిషన్, నరేష్, సురేష్,లింగం మత్స్యశాఖ అధ్యక్షులు విజేదర్, హైస్కూల్ టీచర్ రమాదేవి, సాంబయ్య,గ్రామపంచాయతీ సిబ్బంది రాజావెంకట్‌స్వామి పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త

జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలను మండల నోడల్ ఆఫీసర్ సృజన్‌తేజా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. తద్వారా శారీరక మానసిక సేవాభావాన్ని పెంపొందిస్తాయన్నారు. రోజువారి తరగతుల మాదిరిగానే ఒక గంటక్రీడలకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సరళ, వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్,రాములు, రవీందర్, కమల, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని శంకరంతండా బాపునగర్ జల్లి పాఠశాలను నోడల్ ఆఫీసర్ సందర్శించారు. ఆయా పాఠశాలల రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్నిపరిశీలించి తగు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

శాయంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త: మండలంలోని రాజుపల్లి గ్రామానికిచెందిన సిద్దారి సుధాకర్‌కు రూ.48వేలు, చింతం కౌశిక్‌కు రూ.15,500, గడ్డంరాజేందర్‌కు రూ.60వేల చెక్కులను హన్మకొండ క్యాంప్ కార్యాలయంలో రూరల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్నివర్గాల వారికి వివిధ రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా సీఎం తోడుగా ఉంటారని గుర్తుంచుకోవాలన్నారు. అన్నివర్గాల ప్రజలు ఇలాంటిఅవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గజ్జెల రాజుపాల్గొన్నారు.




# నర్సంపేటలో సామూహిక జనగనమన







నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త
స్వాతంత్ర్య వజ్రోత్సవ నిర్వాహణలో భాగంగా మంగళవారం నర్సంపేట పట్టణంతో పాటు డివిజన్ వ్యాప్తంగా జనగనమన జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. పట్టణంలోని వరంగల్ రోడ్డు సెంటర్‌లో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 11.30గంటలకు వరంగల్ రోడ్డు కూడలిలో నలువైపు రోడ్డును ద్రిగ్బందించి వేలాది జనాలు, ఆయా పాఠశాలల విద్యార్థులతో వందేమాతర గీతాన్నిఆలపించారు. దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఆర్డీవో పవన్‌కుమార్ హాజరె స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రాంమూర్తి ఫారెస్ట్ ఎఫ్ఆర్‌వో రమేష్, ఎస్ఐ, సిబ్బంది,స్థానిక ఎస్ఐలు రవీందర్, సురేష్‌లతో పాటు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గుంటి రజిని కిషన్ ఆధ్వర్యంలో వందేమాతర గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటస్వామితో పాటు వైస్‌చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారిపై సర్పంచ్ మాడ్గుల కవిత నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలోపాఠశాల విద్యార్థులకు కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్నెపెల్లి గ్రామంలో సర్పంచ్ రాంబాబు,పంచాయతీ కార్యదర్శి అనితల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై వందేమాతర గీతాలాపన చేశారు.అదేవిధంగా రాజుపేట ముత్తోజిపేట, ఆకులతండా, ఇటుకాలపల్లి ప్రధాన రహదారుల గుండా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు కార్యదర్శుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**నల్లబెల్లిలో.....**

మండల కేంద్రంలోని మంగళవారం ఉదయం 11గంటల 30 నిమిషాలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయగీతాలాపన కార్యక్రమం స్థానిక బస్టాండ్ కూడలిలో అంబరాన్ని అంటే విధంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, తమసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతి అధికారి కూచన ప్రకాష్, స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం, సర్పంచ్ నానబోయిన రాజారాం, పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉద్యోగ సిబ్బంది రాజకీయ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలు ఎక్కడికక్కడ జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి తాము దేశభక్తిని చాటారు.

**చెన్నారావుపేటలో.....**

మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం జాతీయ గీతాలాపన వేడుకలు నిర్వహించారు. 75వ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రధాన కూడలిలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు యువకులు గ్రామస్తులంతా ఉమ్మడిగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దయాకర్ ఏవో అనిల్‌కుమార్, చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, వైస్ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫితో పాటు తదితరులు ఉన్నారు.

**దుగ్గొండిలో....**

75 వసంతాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సామూహిక జాతీయగీతాలాపన చేశారు. మండలంలోని గిర్నిబావి ప్రధాన రహదారిలో మహాత్మగాంధీ జ్యోతిబాపూలు గురుకుల పాఠశాల విద్యార్థులు 75 వసంతాలు పూర్తి చేసిన విద్యార్థి ఆకృతులను చేపట్టారు. అనంతరం ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సర్పంచ్ కూస సమత రాజు, ప్రిన్సిపాల్, దేవేందర్,తుమ్మలపల్లి మహేందర్, శంకేషి కమలాకర్, పంచాయతీకార్యదర్శి వైనాల రాజు కాగా దుగ్గొండి హైస్కూల్‌లో విద్యార్థులు సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రవీణ్‌కుమార్, మల్లంపల్లి హైస్కూల్‌లో విద్యార్థులు సామూహిక గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బిక్షపతి తిమ్మంపేట పాఠశాలలో విద్యార్థులు సామూహిక గీతాఆలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వామి, మొగిళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం చట్టరిత్యా నేరం



నల్లబెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త
విద్యుత్‌ను చౌర్యం చేస్తే అది చట్టరిత్యానేరమని చౌర్యానికి పాల్పడితే ఎంతటి వారిపైనా చర్యలు తప్పవని నర్సంపేట డివిజన్ విద్యుత్ డీఈ మృత్యుంజయరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విద్యుత్ శాఖధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్‌శాఖ ద్వారా విద్యుత్‌ను అందించి గ్రామాల్లో పట్టణాల్లో సైతం నిరంతర విద్యుత్‌ను కొనసాగిస్తుందని ఇంలాంటి అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలే తప్పా విద్యుత్ చౌర్యం చేయరాదని ఆయనపేర్కొన్నారు. మండల ప్రజలు సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సిబ్బందికి సహకరించాలన్నారు. అనంతరం విద్యుత్ చౌర్యానికి పాల్పడి పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడులలో ఎడిఇ చలపతిరావు, నెక్కొండ ఎడిఇ ఐలయ్య, నర్సంపేట డిఇలు, ఎఇలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలి

దుగ్గొండి, ఆగస్టు 16, ప్రభాతవార్త
విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపొందించాలని జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలను భలోపేతంచేయాలన్నారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్నభోజనం, రవాణా సౌకర్యంఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఇవో చదవుల సత్యనారాయణ, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



నర్సంపేట,ఆగస్టు 16, ప్రభాతవార్త
పట్టణంలోని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పిలుపు మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశానుసారం ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డె పెల్లి నర్సింహరాములు, యువ నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, హాజరై మాట్లాడుతూ బిజపి రాష్ట్ర అధ్యక్షులు చేపట్టిన మూడవ విడుత ప్రజా సంగ్రామ యాత్ర జనగామా జిల్లా దేవురుప్పుల గ్రామంలో టిఆర్ఎస్ గుండాల రాళ్ల దాడి జరిగి బిజెపి నాయకులను గాయపరిచిన టిఆర్ఎస్ నాయకులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దీనికి కారణమైన ఎర్రబెల్లి దయాకర్ కేసిఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని,ఎర్రబెల్లి దయాకర్‌రావును మంత్రి వర్గం నుంచి వెంటనే భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట అమరవీరుల స్థూపం దగ్గర బిజెపి నాయకులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సీఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, బిజెపి కుటుంబ సభ్యులు వివిధ మోర్చా నాయకులు అధ్యక్షులు మహిళా నాయకులు,బబూత్ అధ్యక్షులు శక్తి కేంద్ర ఇంచార్జి పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా జనగామా జిల్లా దేవరుప్పుల గ్రామంలో పాదయాత్ర చేస్తున్న క్రమంలో రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అనుచరులు, టిఆర్ఎస్ అనుచరులు బిజెపి నాయకులపై దాడి చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి అధ్యక్షతన ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను మంగళవారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వల్లె రమేష్, బొట్ల పవన్, మామిండ్ల ఐలయ్య, వేముల రాజు, వక్కల శివకుమార్, మాలోతు కరణ్‌కుమార్, కుమారస్వామి, రాజ్‌కుమార్, రాజేష్, సారంగం పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్పందించాలంటూ వీఆర్ఏల ర్యాలీ

చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త
వీఆర్ఏల న్యాయపరమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించాలంటూ వీఆర్ఏలు మంగళవారం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వీఆర్ఏలు చేపట్టిన సమ్మె 23వ రోజుకు చేరుకోగా ఇందులో భాగంగా వారంతా తహసీల్దార్ కార్యాలయం నుండి చెన్నారావుపేట ప్రధాన కూడలి వరకు ధర్నా రాస్తారోకో చేపట్టారు. బ్యానర్లు, ప్లేకార్డులు చేబూని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చకపోవడం సరికాదన్నారు. పనికి తగ్గ వేతనాలు అందిస్తామన్న ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల జెఏసీ మండల కన్వీనర్ శీలం రాజు, ప్రధాన కార్యదర్శి బొల్లెపెల్లి రాజశేఖర్, చాగంటి శివకోటి, కొరె శోభారాణి, జన్ను స్రవంతి, నిమ్మనబోయిన రమేష్, పడిదెం సునిల్, పడిదెం శ్రీనివాస్,శ్రీలత, జ్యోతి, రాజ్యలక్ష్మి, నర్సింహస్వామి, ప్రభాకర్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏలు మంగళవారం నాటికి నిరవధిక సమ్మె 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 రోజుల నుండ నిరవధిక సమ్మె చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, సుద్దపల్లి రాజు, పూడయ్య, మురళి,రామ్‌రాజ్, శ్రీనివాస్, సదానందం, కుమారస్వామి, గై.నాగరాజు, సారంగం,సుధాకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

వీఆర్ఏల నిరవదిక సమ్మె 23వ రోజు నెక్కొండ మండల కేంద్రంలో వీఆర్ఏలతో పాటు ర్యాలీ నిర్వహించారు. నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు నిరవదిక సమ్మె చేటకు నిర్ణయించి నెక్కొండ మండల వీఆర్ఏలు 23వ రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు శాంతియుత నిరసన సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల వరంగల్ జిల్లా జెఏసి చైర్మన్ రాపోలు నర్సయ్య, జిల్లా కో కన్వీనర్ కర్ణకంటిరాజేష్, నెక్కొండ మండల జెఏసీ చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, కన్వీనర్ మహ్మద్ సహాయ తదితరులు పాల్గొన్నారు.



## మల్లంపల్లి మండల సాధన కోసం రిలే నిరహార దీక్షకు 21వ రోజు

### -- దీక్షను విజయవంతం చేసిన రెడ్డి కుల సంఘం

*ములుగు టౌన్, ఆగష్టు 16, ప్రభాతవార్త*

మల్లంపల్లి మండల సాధన సమితి మండల ఏర్పాటు కోసం చేస్తున్న ఉద్యమ కార్యచరణలో భాగంగా 21వ రోజు రిలే నిరహారదీక్షలో రెడ్డి కుల సంఘం స్వచ్ఛందంగా పాల్గొని రిలే నిరహార దీక్షలో కూర్చుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు తెలిపారు. రెడ్డి సంఘం నాయకులు చిట్టిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల హామిగానే మల్లంపల్లి మండలాన్ని వాడుకున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో మండలాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండల సాధన కోసం రెడ్డి కులసంఘం పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. చెరుకుపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ ఈ ఉద్యమంతోని స్పందించక పోతే సాధన సమితి కానీ, మల్లంపల్లి ప్రజలు చేసే ప్రతి ఆగ్రహా కార్యక్రమానికి అధికార పార్టీ ప్రజాప్రతినిధులే బాధ్యులవుతారని హెచ్చరించారు. రెడ్డి సంఘం నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు పోరాటంలో వెనుకడుగు వేయని సాధన సమితి పోరాటాన్ని అభినందిస్తూ భవిష్యత్‌లో సాధన సమితికి అండగా ఉంటానని రెడ్డి సంఘం తరుపున హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, గోల్కొండ రవి, ఎండీ బాబుల్, రెడ్డి సంఘం నాయకులు గూడెపు మల్లారెడ్డి, సంజీవరెడ్డి శ్రీనివాస రెడ్డి, గూడెపు రాజిరెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ క్లైయిమ్స్‌ని విడుదల చేయాలి: ఏఐటీయూసీ

*ములుగు టౌన్, ఆగష్టు 16, ప్రభాతవార్త*

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి పెండింగ్ క్లైయిమ్స్‌ని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బిల్డింగ్ నిర్మాణ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల రవిందర్ అన్నారు. తెలంగాణ బిల్డింగ్ నిర్మాణ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని సహాయ కార్మికశాఖ అధికారి కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జంపాల రవిందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సాధించుకున్న చట్టాలన్నీ తొలగించి సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో ఉన్నందున కార్మికవర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఏర్పాటైన ములుగు జిల్లాలో డీసీఎల్, ఏసీఎల్ కార్యాలయాలు ప్రారంభించాలని అన్నారు. ప్రస్తుతం అందిస్తున్న క్లైయిమ్స్ సరిపోవడం లేదని, క్లైయిమ్స్‌ని మరింత పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి నరసయ్య, జిల్లా కోశాధికారి కొక్కుల రాజేందర్, ఉపాధ్యక్షులు జక్కుల ఐలయ్య, సహాయ కార్యదర్శి మాతంగి శ్యాంసుందర్, జిల్లా నాయకులు ఇంజం కొంరయ్య, మేకల రవి, నితిన్, పాల్గొన్నారు.




## ములుగులో సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ముంజాల భిక్షపతి

*ములుగు టౌన్, ఆగష్టు 16, ప్రభాతవార్త*

బహుజనుల రాజ్యాధికారం కోసం దండయాత్ర చేసి గోల్కొండ కోటను జయించిన మహోన్నత వ్యక్తి సర్ధార్ సర్వాయి పాపన్న అని గౌడ ఐక్యవేదిక ములుగు జిల్లా నాయకులు, ఏజెన్సీ గౌడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటి సభ్యులు ముంజాల భిక్షపతి గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న 372వ జయంతి ఉత్సవాన్ని పురష్కరించుకుని గౌడ ఐక్యవేదిక నాయకులు పైడిమల్ల భాస్కర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్ధార్ సర్వాయి పాపన్న అని పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 18న ప్రభుత్వం అధికారికంగా సర్ధార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహిస్తున్న సందర్భంగా ప్రతి గీత కార్మికుడు రాజకీయ పార్టీలకు అతీతంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సమన్వయ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుపోతుల యాదగిరి గౌడ్, గౌడ ఐక్యవేదిక ములుగు మండల అధ్యక్షులు పులి ప్రకాశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## మంగపేట మండలంలో గీతాలాపనకు భారీ స్పందన

### తరలివచ్చిన విధ్యార్ధులు, యువజన సంఘాలు, వ్యాపారులు

*మంగపేట ఆగస్టు16, ప్రభాతవార్త*

మంగపేట మండలంలో 75సంత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు తెలంగాణా రాష్ట్రసామూహిక మంగపేట



జాతీయగీతం గీతాలపన కార్యక్రమానికి భారీ స్పందన వచ్చింది. ఉదయం 11.30గంటలకు పాఠశాలల విధ్యార్ధులు, యువకులు, ప్రజా సంఘాలు, గ్రామస్తులు, మహిళా సంఘాలు, వ్యాపారులు పెద్ద ఎత్తున గ్రామాలల్లో ఏర్పాటు చేసిన కూడళ్ళకు చేరుకుని అక్కడికి వచ్చిన అధికారులు స్వాతంత్ర్యం మొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. కమలాపురంలోని అంబేధ్కర్ సెంటర్‌లో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జాతీయగీతాన్ని ఆలపించారు. ప్రతీ ఒక్కరికీ దేశ భక్తి ఉండాలని, ఆవిధంగా అలవర్చు కోవాలని సూచించారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని గుర్తు చేసుకోవాలని వారు సూచించారు.

## ములుగు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆకుతోట

*ములుగు టౌన్, ఆగష్టు 16, ప్రభాతవార్త*

ములుగు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆకుతోట చంద్రమౌళిని నియమించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి నాయకుడికి గౌరవం దక్కుతుందన్న విశ్వాసాన్ని నిజం చేసి నాకు ఈ పదవిని అప్పగించడం సంతోషదాయకమని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తానని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత నాపై పెరిగిందని పేర్కొన్నారు. ఈ పదవిని అప్పగించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ లకు, పార్టీలోని వివిధ కేటగిరీల నాయకులందరికీ ఆయన దన్యవాదాలు తెలిపారు.



## సీఎం సహాయ నిధి పేదలకు వరం

*గోవిందరావుపేట, ఆగష్టు 16, ప్రభాతవార్త:*

సీఎం సహాయనిధి ఓ వరం వంటింది అని జెడ్పిటీసీ తుమ్మల హరిబాబు, మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ వైస్ ఎంపీపీ సూది స్వప్నలు కొనియాడారు. గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామానికి చెందిన దొడ్డ లక్ష్మి (60) గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతుంది. ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక నాయకులు ములుగు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన చొరవతో రూ. 41, 500 సీఎం సహాయనిధి మంజూరు కావడం జరిగింది. ఇట్టి చెక్కును పైన తెలిపిన నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం దొడ్డ లక్ష్మికి సీఎం సహాయ నిధి చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ సూది లక్ష్మారెడ్డి, పృద్ధిరాజ్, సీనియర్ నాయకులు అజ్మీర సురేష్, భూక్యా రాజు, ఇంద్రారెడ్డి, భానోత్ సీతారం, వెంకన్న, మేడ మధు, రాజు, అశోక్, గ్రామ టీఆర్ఎస్ నాయకులు మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 21వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

## మద్ధతు తెలిపిన రెడ్డి సంఘం

*ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :*

మల్లంపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 21వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా చేపట్టిన భారీ ర్యాలీలో రెడ్డి కుల సంఘం స్వచ్ఛందగా పాల్గొని మద్ధతు తెలిపారు. రెడ్డి కుల సంఘం నాయకులు చిట్టిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ మల్లంపల్లిని మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మల్లంపల్లి మండలం ఎన్నికల హామీగానే మిగిలిపోయిందని ఆయన ఆవేదన చెందారు. రెడ్డి సంఘం నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మల్లంపల్లిని మండలంగా చేసేంత వరకు ఉద్యమం ఆగేది లేదని ఆయన తెలిపారు. చెరుకుపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ మల్లంపల్లి మండలం ఏర్పాటు ఈ ప్రాంత ప్రజల కొన్నేళ్ల ఆకాంక్షని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**సాధన సమితిది అద్భుతమైన పోరాటం...**

బ్లాక్ కాంగ్రేస్ నాయకులు ఇరుసవడ్ల వెంకన్న

మల్లంపలి మండలం కోసం సాధన సమితి చేస్తున్న పోరాటం అద్భుతమైనదని ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రేస్ నాయకులు ఇరుసవడ్ల వెంకన్న అన్నారు. మండల సాధన సమితి అధ్యక్షులు గోల్కొండ రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షను ఆయన మంగళవారం సందర్శించి తన సంఘీభావం తెలిపారు.



# ఎస్సీ లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలి

## కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు. ఆగస్టు 16, ప్రభాతవార్త :** ఎస్సీ లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ములుగు జిల్లాలో 12 మంది ఎస్సీ లబ్ధిదారులకు తమ జీవనోపాధి కొరకు మొబైల్ టిఫిన్ సెంటర్ మంజూరు కాగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్క యూనిట్ విలువ రూ. 7,83,000 ఒక్కొక్క యూనిట్ కు 60 శాతం సబ్సిడీ, మిగతా రూపాయలు 40 శాతం బ్యాంకు లోను ద్వారా లబ్ధిదారులకు లోన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ కారో ్పరేషన్ ద్వారా మంజూరు చేసి వ్యక్తిగత ఖాతాల్లో సబ్సిడీ రూపాయలు జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈడీ తుల రవి మాట్లాడుతూ మొబైల్ టిఫిన్ సెంటర్ మంజూరులో బ్యాంక్ అధికారులు పూర్తిగా సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. కాగా ఈ సందర్భంగా లబ్ధిదారులైన జన్ను సునీత తో కలెక్టర్ మాట్లాడి తగిన సలహాలు ఇచ్చారు.

## ఉత్తమ అవార్డు పొందిన ఉద్యోగులకు సన్మానం

**దుగ్గొండి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

ఉత్తమ అవార్డు పొందిన ఎంపిడివో కృష్ణప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్‌ను శాలువాలతో మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోడెం విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు ప్రజలు మరిచిపోరన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగ్గం మహేందర్, ప్రధానోపాధ్యాయులు కర్నకంటి రాంమూర్తి ఉన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలిపే బాధ్యత ప్రతి ఒక్కరిది

### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం అసెంబ్లీ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద అసెంబ్లీ సెక్రటరీ నర్సింహాచార్యులు మరియు సిబ్బందితో కలిసి సామూహిక జాతీయ గీతాలాపన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని యువతీయువకులకు ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను తెలిపే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం కోసం నాడు బలిదానాలు చేస్తే తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది అమరులైనారని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని సంపన్నవర్గాల సంక్షేమం కోసం రాష్ట్రం పాటుపడుతుందన్నారు. ఒకే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ముక్తకంఠంతో జాతీయ గీతాలాపన చేసి దేశభక్తిని చాటేలా చేయడం గొప్ప ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## కేయూలో సామూహిక గీతాలాపన



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 16, ప్రభాతవార్త:** భారత వజ్రోత్సవాలలో భాగంగా కేయూలో వివిధ కళాశాలలు, విభాగాలు, కార్యాలయాలు, సెక్షన్‌లలో సామూహిక జాతీయగీతాలాపన నిర్వహించారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో వీసీ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, పరీక్షలనియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డితో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని 11.30గంటలకు సామూహికంగా జాతీయ గీతాలాపన చేశారు.

అదేవిధంగా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యా బి.సురేష్‌లాల్ అర్థశాస్త్రవిభాగంలో, కామర్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ పి.వరలక్ష్మీ, ఆచార్య కె.రాజిరెడ్డి, డాక్టర్ ఎస్.నరసింహచారి విద్యార్థులతో కలిసి, కేంద్ర గ్రంథాలయంలో ఇన్‌చార్జి డాక్టర్ ఎస్.సుజాత, టి.జావేర్ విద్యార్థులతో కలిసి సామూహికంగా జాతీయ గీతాలాపన చేశారు. స్వతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా విశ్వవిద్యాలయ స్టేట్ ఆడిట్ విభాగంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ ఐ.రవి సారథ్యంలో ఉద్యోగులు త్రినాథ్ దత్తు, శ్రీకర్‌రెడ్డి, సునీల్‌కుమార్, జీవనజ్యోతి, వైకుంఠంతో కలిసి సామూహికంగా జాతీయ గీతాలాపన చేశారు.

## గ్రామసమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సర్పంచ్

**శాయంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

శాయంపేట మండలంలోని మైలారం గ్రామ సర్పంచ్‌కు వార్డుసమస్యలు ఎన్నిమార్లు తెలిపినప్పటికీ సంవత్సరం గడుస్తున్నా సైడ్‌డ్రైనేజీ నిర్మించినప్పటికీ దానిపై డ్రాప్ వేయండి అని ఎన్నిమార్లు ఐదవ వార్డుకు చెందిన దూదిపాల రాజు సర్పంచ్‌కు విన్నవించినా కూడా స్పందించకుండా సాకులు చెబుతున్నాడన్నారు. గ్రామపంచాయతీలోనిధులు లేవని, మాకు ఇంతవరకు బిల్లురాలేదని, నీకు ఇబ్బంది ఉంటే మీ వార్డుకు మీరే అభివృద్ధి చేసుకోవాలని తప్ప నేనేం చేస్తాను అనిచెప్పడంతో రాజు వార్డుప్రజలతో కలిసి ఐదవ వార్డుకు వెళ్లే దారి బురదమయంగా మారడంతో మైలారం గ్రామంలో ఐదవ వార్డు ప్రజలు రోడ్డుపై సోమవారం వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డంతా బురదమయంగా మారింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు, పిల్లలు రోడ్డువెంట నడవలేక జారి కిందపడుతున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వార్డుకు వెళ్లే దారిపై మరమ్మతులు చేపట్టి వార్డుప్రజల ప్రాణాలు కాపాడాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేశారు.



## విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు రాబట్టాలి

### డీఈఓ జి. పాణిని



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**

విద్యా సంవత్సరం చివరి వరకు ప్రతి విద్యార్థికి వారి తరగతికి సంబంధించిన అభ్యసన ఫలితాలు రాబట్టాలని డీఈఓ జి. పాణిని అన్నారు. మండలంలోని జంగాలపల్లి మండల ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలోని 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే బేస్ లైన్ పరీక్ష నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. పాఠశాలలో 144 రోజులు విధిగా బోధన చేయాలని, విద్యార్థుల్లో ఆశించిన ఫలితాలను రాబట్టాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, మధ్యాహ్న భోజనం రుచికరంగా అందించాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయులు ములుగు వెలుగు యాప్ ద్వారా తప్పక అటెండెన్స్ వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు వీరెందర్, సుధాకర్, వీరభద్రయ్య, హమీద్, రవీందర్, మహందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీగా బుచ్చిరెడ్డిపల్లి



**నల్లబెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మడలంలోని బుచ్చిరెడ్డి పల్లి గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఇటీవల పంచాయతీ రాజ్‌శాఖ ఎంపిక చేయడంతో ఆగస్టు 15 పర్వదినాన్ని పురస్కరించుకొని ఆ గ్రామ సర్పంచ్ లునావత్ వెంకన్నకు జిల్లా కలెక్టర్ గోపి, ప్రభుత్వ సలహాదారు జీఆర్.రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రతి గ్రామం బుచ్చిరెడ్డి పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ముమ్ముందుకు సాగాల కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బుచ్చిరెడ్డి పల్లి గ్రామస్తులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఏపిఎంగా రవి కుమార్

**పలిమెల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉత్తమ ఏపిఎంగా పలిమెల మండల ఏపిఎంగా విధులు నిర్వహిస్తున్న ఇందారపు రవి కుమార్ ఎంపికయ్యారు. ఐకేపి డిఆర్‌డిఏలో ఉత్తమ ఏపిఎంగా బ్యాంకు లింకేజీ బెస్ట్ అచీవ్మేంట్‌గా స్వయంశక్తి సంఘాలకు 82శాతం లోన్స్ ప్పించినందుకు గాను ఉత్తమ ఏపిఎంగా ఎంపికయ్యారు. కాగా సోమవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రవి కుమార్‌కు రూ.66వేల విలువ గల ల్యాబ్‌టాప్‌తో పాటు అవార్డును కలెక్టర్ భవేశ్ మిశ్రా, రిటైర్ట్ ఐఏఎస్ అధికారి రాజీవ్ శర్మ, అదనపు కలెక్టర్ దివాకర చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా ఉత్తమ ఏపిఎంగా ఎంపిక కావడం పట్ల రవి కుమార్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



# విజయవంతంగా సామూహిక జాతీయ గీతాలాపన





**వరంగల్ క్రైమ్, ఆగష్టు 16, ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో మంగళవారం హన్మకొండలోని అంబేద్కర్ సర్కిల్ ప్రాంతంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్ ఎల్లావుల లతా యాదవ్, వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి, హన్మకొండ కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, గ్రేటర్ వరంగలన మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య, సెంట్రల్‌జోన్ డిసిపి అశోక్ కుమార్; అదనపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్, పుష్పారెడ్డి, సంజీవ్, సురేష్; ఏసీపీలు కిరణ్ కుమార్, ప్రతాప్ కుమార్, జితేందర్ రెడ్డి, నాగయ్య, సురేందర్, సుబేదారి ఇన్స్పెక్టర్ రాఘవేందర్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు ఎస్సైలు ఆర్ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా వరంగల్ ఖిలావరంగల్ మండలం ఆర్డీఓ ఆఫీస్ జంక్షన్ వద్ద మామునూర్ పోలీస్‌లు నిర్వహిస్తున్న జాతీయ గీతాలాపనకు రెండు వేల మంది స్కూల్ పిల్లలతో నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపనలో తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్‌లో

75 ఏళ్ల స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయితీల వద్ద ప్రధాన కూడళ్ల వద్ద ఉదయం 11.30 గంటలకు ప్రజాప్రతినిధులు,విద్యార్థులు, యువతీయువకులు అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.

## కరుణాపురం జేఎంజే కళాశాలలో

స్వాతంత్ర్య వజ్రోస్తవాల సందర్భంగా మండలంలోని కరుణాపురం జేఎంజే కళాశాలలో గత వారం రోజులుగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వజ్రోత్సవాలలో భాగంగా మంగళవారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు అందరూ కలిసి సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ విజయ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. అనిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ పోలీసుల ఆధ్వర్యంలో

వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ధర్మసాగర్ మండల కేంద్రంలో గల స్థానిక సిఐ ఒంటేరు రమేష్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అంబేద్కర్ సెంటర్‌లో ఉదయం 11.30 గంటలకు ఎక్కడికక్కడ ట్రాఫిక్ అక్కడే నిలిపివేసిన వాహనాల యజమానులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులు, వివిధ పార్టీల నాయకులు, కిరాణం షాపుల యజమానులు సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, హెచ్ఎం శివరథన్ సింగ్, గ్రామ కార్యదర్శి మహేశ్ విద్యార్థులు పోలీసుల బృందం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### 28వ డివిజన్‌లో

స్వాతంత్ర వజ్రోత్సవాల్లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు 28వ డివిజన్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో జాతీయ గీతాలపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ గీతాలపనకు టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, బోయిని రవి, బర్మా స్వామి, బాగల్ కళ్యాణ్, తాటికొండ రాము, జడల సుకుమార్, చిట్టిమల్ల నాగరాజు, మందల నరసింహారెడ్డి, కార్యకర్తలు మహిళలు, బట్టల దుకాణ సముదాయాల యాజమాన్యలు స్టీల్ షాప్ యజమాన్యాలు, రంగుల దుకాణం యజమాన్యాలు సానిటేషన్ జవాన్ శ్రీనివాస్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 24వ డివిజన్‌లో

రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 24వ డివిజన్‌లో స్వామి వివేకానంద సర్కిల్ చమన్‌వద్ద సామూహిక జాతీయ గాతాలాపన కార్యక్రమం పెద్ద ఎత్తున స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్ ఆధ్వర్యంలో మట్టెవాడ స్కూల్ ఇస్లామియా స్కూల్ అక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్, వివేకానంద స్వామి కమిటీ మెంబర్ టీఆర్ఎస్ ముఖ్య నాయకులు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జనగణమన జాతీయగీతం ఆలాపన చేసి కార్యక్రమాన్ని అందరూ ఐక్యతతో కలిసి విజయవంతం చేశారు. అనంతరం కార్పొరేటర్ స్వయంగా పిల్లలకు విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.

### పోచమ్మమైదానం, ఎంజీఎం జంక్షన్‌లలో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 75వ స్వాంతత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోచమ్మమైదానం, ఎంజీఎం జంక్షన్‌లలో సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కలకోట గిరికుమార్, ఇన్స్పెక్టర్‌లు డి.మల్లేష్ యాదవ్, రమేష్ కుమార్, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్, ఎంజీఎం సూపరింటెండెంట్‌చంద్రశేఖర్, ఆర్ఎంఓలు, ఎంజీఎం వైద్య సిబ్బంది, వివిధ విభాగాలకు చెందిన ఇన్స్పెక్టర్‌లు ఆర్ఐలు, ఎస్సైలుపోగుల శ్రీకాంత్, నాగరాజు, మహేందర్, రాజబాబు, శ్రీకాంత్, ఇతర పోలీస్ అదికారులు, రెవెన్యూ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది జిల్లా ప్రముఖులు, విద్యార్థులు చిన్నారు. పాల్గొని విజయవంతం చేశారు.

### ఐనవోలులో

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐనవోలులో ఎంపీడీవో వెంకటరమణ ఆధ్వర్యంలో స్తానిక ఎస్సై గుగులోతు వెంకన్న నేతృత్వంలో సామూహిక















జాతీయ గీతాలాపన కార్యక్రమం విజయవంతంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు,జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు పాల్గొని విద్యార్దులతో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్‌మెంబర్ ఉస్మాన్‌అలీ, నందనం సొసైటీ వైస్ చైర మ్న్ తక్కలపల్లి చందర్‌రావు, తహశీల్దార్ రాజేష్,ఎంపీవో రఘుపతిరెడ్డి,మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, సర్పంచ్ జన్ను కుమారస్వామి,ఎ ంపీటీసీ కొత్తూరి కల్పన,ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## కూలగొట్టిన రోడ్డును తక్షణమే మరమ్మత్తు చేయాలి

### సీపీఎం జిల్లా నాయకులు ముక్కెర రామస్వామి



**మామునూర్, ఆగష్టు 16, ప్రభాతవార్త**

గత మూడు నెలల క్రితం కూలగొట్టిన రోడ్డును పాలకులు అధికారులు తక్షణమే మరమ్మత్తు చేపట్టాలని సీపీఎం కరీమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సాకరాశికుంట రోడ్డు వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కరీమాబాద్ మెయిన్ రోడ్డును జూన్ 12న ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా పాలకులు కూల్చి వేయడం అత్యంత దారుణం అన్నారు. రోడ్డును కూల్చడం మూలంగా వేలాది మంది ప్రజలు వాహనదారులు, వ్యాపారస్తులు స్కూల్ పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు పాలకులు రోడ్డు పనిని నిర్లక్ష్యం చేయడం వల్ల వర్షాకాలంలో ముంపుకు గురవుతున్న అనేక కాలనీలను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని లేని పక్షంలో కరీమాబాద్ ప్రాంతంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను సమీకరించి జేఏసీగా ఏర్పడి రోడ్డుని క్లియర్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గన్నాల ప్రభాకర్, హలం, వంశీ, యాకమ్మ, రాము, శ్రీవాణి, బేగం, నీలోఫర్, అపర్ణ, మునిర్, నర్సింహరాజు, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన పోలీస్ కుటుంబానికి చేయూత



**మామునూర్, ఆగష్టు 16, ప్రభాతవార్త**

43వ డివిజన్ పెన్షన్ పూర్ గ్రామానికి చెందిన బెటాలియన్ పోలీస్ క్యాంపులో పని చేసిన రిటైర్డ్ ఆర్ఎస్ఐ మ్యాకల నర్సయ్య అనారోగ్య కారణాల వల్ల మరణించారు.

నర్సయ్య మరణించిన విషయం తెలుసుకున్న మామునూర్ బెటాలియన్ పోలీస్ రిటైర్డ్ సంఘం అసోసియేషన్ వారు వెళ్లి నర్సయ్య కుటుంబాన్ని ఓదార్చి రిటైర్డ్ సంఘం నుంచి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందించార. అనంతరం తదుపరి జరిగిన కార్యక్రమాల్లో సంఘం జనరల్ సెక్రటరీ ఇనుగాల జోగిరెడ్డి, ఉపాధ్యక్షులుచెలిమెల సత్తయ్య, కోశాధికారి కత్తి సమ్మయ్య గౌరవ సభ్యులు, నూరుద్దీన్, సర్వర్, విజేందర్ రెడ్డి, కుమారస్వామి, శ్రీనివాస్, కుమారస్వామి, మధుసూధన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని ఓదార్చిన ఎమ్మెల్యే

**మామునూర్, ఆగష్టు 16, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ అల్లిపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పోతుగంటి సారంగపాణి గుండెపోటులో మృతి చెందిన విషయం తెలుసుకున్న తెరాస వరంగల్ జిల్లా అధక్షులు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మృతుని స్వగ్రామం చేరుకుని పార్థివ దేశానికి నివాళులర్పించి వారి కుటుంబు సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాజీపేట మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోతుగంటి రాజశేఖర్, స్థానిక డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## సెయింట్ మేరీస్ పాఠశాలకు స్వచ్ఛవిద్యాలయ పురస్కారం



**జనగామ టౌన్, ఆగస్టు16, ప్రభాతవార్త:**
జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్‌నందుగల సెయింట్ మేరీస్ పాఠశాలకు 2022-స్వచ్ఛ విద్యాలయ పురస్కారం లభించింది. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తుమ్మ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతతోపాటు దేవాలయాల లాంటి విద్యాలయాలకు కూడా శుభ్రత అవసరమని, విద్యాలయాలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థులు ప్రశాంతంగా ఆరోగ్యకరమైన ఆలోచనలతో వారు విద్యను అభ్యసిస్తారని అందుకే మా పాఠశాలలో విద్యార్థులకు అనువైన వాతావరణాన్ని కల్పించడం వలన చక్కటి పసిడి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. కాగా, జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని, ఇంటింట ఇన్నోవేటర్ ప్రదర్శనలో శివభవాని, రాణియాజోహ లు ప్రశంసాపత్రాలు పొందడం సంతోషదాయకంగా ఉందన్నారు. అవార్డు తీసుకున్న డైరెక్టర్ తుమ్మ ఉదయ్‌భాస్కర్‌రెడ్డికి, పాఠశాల ప్రిన్సిపల్ జైమోన్ థామస్, ఉపాధ్యాయబృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియచేశారు.

## మాజీ ఎంపీటీసీ నాగరాజుపై చర్యలు తీసుకోవాలి
### ఎంపీపీ నిమ్మ కవితరెడ్డి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు16, ప్రభాతవార్త:**
ఒక మహిళనని చూడకుండా తనపై చెయ్యి చేసుకున్న ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలగ్రామ మాజీ సర్పంచ్ భర్త, మాజీ ఎంపీటీసీ తోట నాగరాజుపై చర్యలు తీసుకోవాలని ధర్మసాగర్ ఎంపీపీ నిమ్మ కవితరెడ్డి డిమాండ్‌చేశారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దపెండ్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోసోమవారం జెండావిష్కరణ కార్యక్రమంలో తాను పాల్గొనడం జరిగిందని కవితరెడ్డి తెలిపారు. ఈ క్రమంలో కడియం వర్గీయులతో కలిసి మాజీ ఎంపీటీసీ తోట నాగరాజు తనను దుర్భాషలాడుతూ తనపై దాడిచేయడం జరిగిందన్నారు. స్వతంత్ర భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఒక మహిళపై దాడిచేయడం యావత్ మహిళా లోకానికి అవమానకరమన్నారు. ఈవిషయాన్ని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామని తనను అవమానించి దాడికి పాల్పడడం సరికాదని రోధించారు. సొంతపార్టీకి చెందిన తోట నాగరాజుపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీల కందుల రేఖ గట్టయ్య, చిట్లజయశ్రీ ఉపేందర్‌రెడ్డి, బొమ్మిశెట్టి సరితబాలరాజు, సుదర్శన్, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## విజయవంతంగా జాతీయ గీతాలాపన కార్యక్రమం















**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్విసప్తాహ కార్యక్రమాల్లో భాగంగా 9వ రోజు జనగామ పట్టణకేంద్రంలోని చౌరస్తాలో ఉదయం 11.30గంటలకు చేపట్టిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేశారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొనడమే కాకుండా 75వసంతాలు పూర్తి చేసుకున్నట్లు చౌరస్తావద్ద కూర్చుని జాతీయ సమైక్యతను చాటారు. అంతేగాకుండా మానవహారంలా చౌరస్తాలో రింగ్‌గా ఏర్పడి నినాదాలు చేస్తూ ప్రతీ ఒక్కరిలో జాతీయ స్ఫూర్తిని రగిలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీసీఈవో విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, ఆర్డీవో సిహెచ్.మధుమోహన్, రెండవ వార్డుకౌన్సిలర్ వాంకుడోతు అనిత, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు రోజారాని, సంధ్యారాణి, లత, జయంతి, ఉమారాణి, రాము, శ్రీధర్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

### పట్టణంలో పలుచోట్ల జాతీయ గీతాలాపన కార్యక్రమం

స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్విసప్తాహ కార్యక్రమాల్లో భాగంగా 9వ రోజు జనగామ జిల్లాకేంద్రంలోని పలుచోట్ల, పలు వార్డులలో మంగళవారం జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 20వ వార్డులో స్థానిక వార్డుకౌన్సిలర్ జూకంటి లక్ష్మి శ్రీశైలం వార్డులోని అంగన్‌వాడీ సెంటర్ వద్ద టీచర్ వేముల స్వర్ణలతతోపాటు పలువురు ప్రజలు జాతీయపతాకాలను చేతపట్టి జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే పట్టణంలో రైల్వే బ్రిడ్జి దాటుతున్న పట్టణానికి చెందిన వ్యక్తి గీతాలపన సమయం కావడంతో అక్కడే నిల్చొని గీతాలాపన చేయడం పలువురిని ఆకట్టుకుంది. అలాగే జనగామ జిల్లాకేంద్రంలోని స్వర్ణ కళామందిర్‌లో గాంధీ సినిమా చూస్తున్న విద్యార్థులు సినిమా థియేటర్‌లోనే జాతీయ గీతాలాపన చేశారు.

### వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు

స్వతంత్ర భారత వజ్రోత్సవాల ద్విసప్తాహ కార్యక్రమాల్లో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలో చిన్నారులు వివిధ వేషధారణ రూపంలో నిల్చొని ప్రజలను మంత్రముగ్ధులను చేశారు. ఈసందర్భంగా జాతీయ గీతాలాపన చేశారు.

### స్టేషన్‌ఘన్‌పూర్‌లో

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ బండి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలోని శివాజీచౌక్ వద్ద మంగళవారం అధికారుల, గ్రామప్రజల, వ్యాపారుల, విద్యార్థులతో సామూహిక జాతీయ గీతాలాపన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీకందుల రేఖగట్టయ్య, ఆర్డీవో కృష్ణవేణి, మాజీ మంత్రి గుండె విజయరామారావు, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

– రఘునాథపల్లిలో..:

వజ్రోత్సవాలలో భాగంగా మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఉదయం 11.30గంటలకు చేపట్టిన జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఎంపీపీ మేకల వరలక్ష్మి ఆధ్వర్యంలో జరగగా ముఖ్యఅతిథిగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య హాజరై అందరితో గౌరవ వందనం చేసి ముక్తాకంఠంతో జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు, యువకులు మానవహారంలా ఏర్పడి నినాదాలుచేస్తూ ప్రతీ ఒక్కరిలోజాతీయ స్ఫూర్తిని రగిలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎండి.హాషీం, సర్పంచ్ పోకల శివకుమార్,ఎంపీటీసీ పేర్నె ఉషారవి, మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్‌యాదవ్, ఐకేపీ ఏపీఎం సారయ్య, పార్టీ మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్లు మద్లపల్లిసునీత, నామాల బుచ్చయ్య, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, శ్రీతేజ, రెవెన్యూసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**– జఫర్‌గడ్‌లో..:**

అంబేద్కర్‌సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఉదయం 11.30గంటలకు నిర్వహించిన సామూహిక జాతీయ గీతాలాపన స్వచ్ఛందంగా వివిధ శాఖ అధికారులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, మండలప్రజలు, వివిధ పాఠశాల విద్యార్థులు, స్థానిక, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్‌సిబ్బంది,ప్రయాణీకులు జాతీయ గీతాలాపన నిర్వహించి దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బల్లెపు వెంకట నరసింహారావు, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి,ఎస్ఐ మాధవ్‌గౌడ్, ఆర్ఐ అనిల్‌బాబు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

### లింగాలఘణపురంలో

వజ్రోత్సవాలు పురస్కరించుకుని శ్రీకోదండరామస్వామి దేవస్థానం నవాబుపేటలో ఈవో శేషుభారతి ఆదేశాల మేరకు జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుర్రెముల మోహన్, సరోజన, రవితేజ, అర్చకులు లక్ష్మినరసింహచారి, రాపర్తి కృష్ణమూర్తి, సిబ్బంది వసంత, రమేష్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

## పేస్కేలు జీవో విడుదల చేయాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు16, ప్రభాతవార్త:**
తమ సమస్యలు తీర్చాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట వీఆర్‌ఏల మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాము ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈసందర్భంగా మంగళవారం ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన వీఆర్‌ఏల పేస్కేల్ జీవోను విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. అలాగే అర్హులైన సీనియర్ వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, రమ్యజ్యోతి, రాజేశ్వరి, యాదేశ్, అశోక్, అభి, నాగరాజు, వెంకటరాజం, రాజ్‌కుమార్, యాకయ్య పాల్గొన్నారు.




### కొనసాగుతున్న వీఆర్‌ఏల దీక్షలు : బచ్చన్నపేటలో

రాష్ట్రం వీఆర్‌ఏ జేఏసీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్నటువంటి వీఆర్‌ఏల నిరవధిక సమ్మెలో భాగంగా 23వ రోజున రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బచ్చన్నపేట మండల పరిధిలో శాంతియుత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వీఆర్‌ఏ జేఏసీ అధ్యక్షుడు ఎద్దురామకృష్ణ, ఉపాధ్యక్షులు బాలరాజు, శ్రీనివాస్, కార్యదర్శి గోపాల్, గౌరవ అధ్యక్షులు బాలకృష్ణ, ఇతరవీఆర్‌ఏలు మహేష్, సుమలత, గౌతమి, గణేష్, రాము, నరసింహ, భిక్షపతి పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

## పిహెచ్‌సీ వైద్యాధికారి డా.గోపినాథ్



**మహాముత్తారం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.గోపినాథ్ అన్నారు. మంగళవారం మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 53మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కాగా ఇద్దరికీ జ్వరం ఉన్నట్లు గుర్తించారు. మిగతావారు అందరూ బాగుగానే ఉన్నట్లు తెలిపారు. జ్వరం ఉన్న వారికి ఆర్‌డిటి పరీక్ష చేయగా నెగెటివ్ వచ్చినట్లు తెలిపారు. వైద్య శిభిరంలో డా.గోపినాథ్‌తో పాటు సిహెచ్‌ఓ విద్యాసాగర్, ఏఎన్‌ఎం సంధ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వారసత్వ ఉద్యోగాలు కల్పించాలి..

## పేస్కేల్ జీఓను వెంటనే విడుదల చేయాలి

## తాడిచర్లలో విఆర్‌ఏల నిరసన ర్యాలీ



**మల్హార్‌రావు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని విఆర్‌ఏల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని మండలకేంద్రంలోని తాడిచర్లలో విఆర్‌ఏలు మంగళవారం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పేస్కేల్ జీఓను వెంటనే విడుదల చేసి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా విఆర్‌ఏల జాక్ కన్వీనర్ ఏనుగు రాజబాబు, మండల ఛైర్మన్ బొమ్మెర సతీష్, కో-ఛైర్మన్ నారా రామచంద్రం, ప్రధాన కార్యదర్శి నార మధూకర్, ఇందారపు మహేష్, విఆర్‌ఏలు నరేష్, కుమార్, రవి, స్వర్ణలత, నీరజ, మహర్షి, వెంకటలక్ష్మి, మానస, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గీతాలాపన



**పలిమెల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

పలిమెల మండలకేంద్రంలో మంగళవారం భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**జనగామ, ఆగస్టు16, ప్రభాతవార్త:**

జనగామ పట్టణంలోని 13వార్డుకు చెందిన బి.సోమేశ్వర్‌కు రూ.60వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను 13వ వార్డు కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు ఉడుగుల కృష్ణయ్య, సురుగు సుధాకర్, తెరాస యూత్ టౌన్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మొక్కలు నాటాలి

## క్రీడా ప్రాంగణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు




**కాటారం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధజ హామీ మేట్‌లు సమన్వయం చేసుకొని ఈనెల 20లోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఆదేశించారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మేట్‌లకు సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణం పనులను కూడా పూర్తి చేయాలని చెప్పారు. అమృత్ సరోవర్ పనులను కూడా ఈనెల చివరి వరకు పూర్తి చేయాలన్నారు. ఈసమావేశంలో మండల పంచాయతీ అధికారి యం.మల్లిఖార్జున్ రెడ్డి, ఏపిఓ ఎన్.వెంకన్న, ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న అధికారులు



**కాటారం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో మంగళవారం చింతకాని ఎంపిటీసీ ఉడముల విజయ-వెంకట్ రెడ్డి కూతురు వివాహ రిసెప్షన్‌కి కాటారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, మండల పంచాయతీ అధికారి యం.మల్లిఖార్జున్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. ఈసందర్భంగా ఇరువురు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు షగీర్ ఖాన్, వేణు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన



**కాటారం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో మంగళవారం ఘనంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో విద్యార్థులు పెద్ద ఎత్తున మానవ హారంగా ఏర్పడి సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టి జాతీయతను చాటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, ఇతరత్రా సంఘాలు, ఆయా పార్టీల నాయకులు, కార్మికులు అందరూ సామూహిక జాతీయ గీతాలాపనలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.

# ఐక్యవేదిక సమన్వయ కర్తగా మురళినాయక్

**చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని చెరువుకొమ్ముతండా గ్రామానికి చెందిన బోడ మురళినాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్ రాష్ట్ర కోఆర్డినేటర్ రమేష్‌నాయక్‌లు ఇందుకు సంబందించిన పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మురళీనాయక్ మాట్లాడుతూ అందరి సహకారంతో యువజన విభాగాన్ని భలోపేతం చేస్తామన్నారు.సమస్యలను పరిష్కరించేంత వరకు తనవంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.తనపై నమ్మకంతో మండల సమన్వయ కర్తగా నియమించడ పట్ల మురళీనాయక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.




# ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

## వెల్లివిరిసిన జాతీయత భావం

## అట్టహసంగా జాతీయ గీతాలాపన



**మల్హార్‌రావు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం మండలకేంద్రమైన తాడిచర్లతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తాడిచర్లలోని హనుమాన్ జంక్షన్‌లో జరిగిన సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు, తాసీల్దార్ మొగిలి శ్రీనివాస్, ఎంపిడిఓ నర్సింహమూర్తి, ఎస్ఐ తనుగుల సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఆర్ఐ సరిత, ఎంపిఓ విక్రమ్, జూనియర్ కళశాల, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంకై విఆర్‌ఏల నిరసన ర్యాలీ

## తహశీల్దార్‌కు విఆర్‌ఏల వినతిపత్రం అందజేత



**కాటారం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

23రోజులుగా విఆర్‌ఏలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేపడుతున్న కానీ ప్రభుత్వ యంత్రాంగంలో ఇసుమంత కూడా మార్పు రాకపోవడంతో మంగళవారం విఆర్‌ఏలు కాటారం మండలకేంద్రంలో నిరసన ర్యాలీని చేపట్టారు. సమ్మె శిభిరం వద్ద సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. సిఎం కేసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీలైనటువంటి పేస్కేలు, అర్హత కలిగిన విఆర్‌ఏలకు పదోన్నతులు, 55ఏండ్లు పైబడిన విఆర్‌ఏల వారసులతకు ఉద్యోగాల జీఓను వెంటనే విడుదలయ్యేలా పరిష్కారం చేయాలని తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈనిరసన కార్యక్రమంలో విఆర్‌ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బందెల జితేందర్, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, విఆర్‌ఏలు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ప్రధాని వాజ్పెయికి ఘన నివాళి

**నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మాజీ ప్రధానమంత్రి భారతరత్నమచ్చలేని మహానాయకుడు కీ.శే.అటల్‌బిహార్ వాజ్పేయి నాగోలు వర్ధంతి సందర్భంగా బిజెపి శ్రేణులు ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నరసింహరాములు, యువనాయకులు గోగుల రాణాప్రతాప్, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, బిజెపి కుటుంబ సభ్యులు వివిధ మోర్చా నాయకులు, బూత్ అధ్యక్షులు మహిళా నాయకులు, బూత్ అధ్యక్షులు బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఉత్తమ అవార్డు గ్రహీతలకు ప్రశంసల జల్లు



**చిట్యాల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలకేంద్రంలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు కనబర్చిన ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ చిర్ర ప్రసన్ కుమార్, తాసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా పని చేస్తున్న వెన్నపురి హరీష్‌లు ఉత్తమ సేవ అవార్డులకు ఎంపికయ్యారు. ఈమేరకు జిల్లాకేంద్రంలో జరిగిన 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, ముఖ్య అతిధి రిటైర్డ్ డిజీపీ అనురాగ్ శర్మ, అదనపు కలెక్టర్ దివాకర్, జేసి స్వర్ణలత, జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. మండలం నుండి ఇద్దరు అధికారులు ఉత్తమ సేవ పురస్కారాలు అందుకోవడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. తోటి సహోద్యోగులతో పాటు, ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్ పుల్ల రజిత, ఎంపిటీసీలు కట్కూరి పద్మ-నరేందర్, అనిల్ కుమార్, అధికారులు ఎంపిడిఓ రామయ్య, తాసీల్దార్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ శేఖర్, మోడల్ సిబ్బంది, ప్రసన్ కుమార్ సర్వేయర్ హరీష్‌లను ప్రశంసించారు. అయితే ప్రసన్ కుమార్ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్‌గా పని చేస్తూ 2016లో అప్పటి ఉమ్మడి కలెక్టర్ వాకాటి కరుణ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం గమనార్హం. సర్వేయర్ హరీష్ మండలంలోని భూసమస్యల పరిష్కారం కోసం గత ఏడాదిన్నరగా కృషి చేస్తున్నారు. వారు భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకోవాలని మండల ప్రజలు, అధికారులు ఆకాంక్షిస్తున్నారు.

## ఘనంగా కవి సమ్మేళనం





**భూపాలపల్లి, ఆగస్టు16, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో జిల్లా స్థాయి కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంను ముందుగా జిల్లా జాయింట్ కలెక్టర్ కూరాకుల స్వర్ణలత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనంలో సుమారు 60 మంది కవితలను, దేశ భక్తి గీతాలాపన జరిపారు. పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలకు చెందిన రెండవ తరగతి విద్యార్థి జమ్ముల మయూఖ పాడిన దేశభక్తి గీతం పలువురిని ఆకట్టుకుంది. ఈ కవి సమ్మేళనం గడ్డం లక్ష్మయ్య అద్యక్షతన జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో కళాకరులను ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ గం డ్ర వెంకటరమణారెడ్డి, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జడ్పీసీఈఓ శోభారాణి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, డిపిఓ ఆశాలత, డిఆర్‌డిఓ పిడి పురుషోత్తం, జిల్లా మైనార్టీ అధికారి సునిత, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు కటకం జనార్ధన్, బుర్ర రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా సామూహిక గీతాలాపన

**భూపాలపల్లి, ఆగస్టు16, ప్రభాతవార్త**

దేశ ఐక్యతను చాటే విధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం సామూహిక గీతాలాపన కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, జిల్లా జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, జడ్పీసీఈఓ శోభారాణి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, డిపిఓ ఆశాలత, డీఎస్పీ రాములు, సీఐ రాజిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్‌లు, నాయకులు కటకం జనార్ధన్, బుర్ర రమేష్ తదితరులు పాల్గోన్నారు. కార్యక్రమంలో భాగంగా ఉదయ ం 11.30 లకు జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు.

**టేకుమట్లలో**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోత్సవా వేడుకల్లో భాగంగా టేకుమట్ల, మండల కేంద్రంలో స్థానిక ఎస్సై తామాస్‌రెడ్డి, సామూహిక జాతీయ గీతాలపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, హాజరై రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన జాతీయ గీతాలపన ఉదయం 11:30 నిమిషాలకు టేకుమట్ల అంబెద్కర్ చౌరస్తాలో వివిధ, పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు అధికారులు వ్యాపారస్తులు పోలీస్ సిబ్బందితో జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి మట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే మన దేశానికి స్వాతంత్రం వచ్చింది, వచ్చిన స్వాతంత్రాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ రామారావు, ఎంపిపిడివో అనిత ఎంపిఓ రాంప్రసాద్‌రావు, స్థానిక సర్పంచ్ పొలాల సరోత్తంరెడ్డి వైస్ ఎంపిపి పోతన వేణి ఐలయ్య ఏపిఎం రమేష్ నాయకులు మారపల్లి మల్లేష్ అంబాల రమేష్ మహిళా సంఘాల ప్రతినిధులు అంగన్‌వాడి టిచర్లు తదితరులు పాల్గోన్నారు.

**మొగుళ్ళపలిలో**

స్వాతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా జాతీయగీతం జనగణమనతో మండల వ్యాప్తంగా మారుమోగింది. ఉదయం 11:30 నిమిషాలకు మండలంలోని అన్ని ప్రధాన కూడళ్ళు, గ్రామ పంచాయితీ, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో సాముహికంగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యాక్రమంలో ప్రజలందరూ భాగస్వాములయ్యారు. మండల కేంద్రంలో పామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుమన్, ఎంపిడిఓ కృష్ణవేణి, ఎస్సై జె శ్రీధర్, ఎంపిపి యార సుజాత సంజీవరెడ్డి, స్థానిక సర్పంచ్ మోటే ధర్మారావు, ఎంపిటిసి ఎర్రబెల్లి వనిత పున్నం చందర్‌రావు, వ్యవస్థాధికారి సురేందర్‌రెడ్డి ఆర్ఐ సురేందర్ రెడ్డి, ఎంపిఓ శ్రీనివాస్‌రావు, ఏపిఎం రవి వర్మ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

**చిట్యాలలో**

విద్యార్తులు జాతీయత భావాన్ని పెంపొందించుకోవాలని చిట్యాల ఎస్ఐ కృష్ణప్రసాద్, ఎంపిపి దావు వినోద, ఎంపిడిఓ రామయ్యలు అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలో ఎస్ఐ ఆధ్వర్యంలో సామూహిక జాతీయ గీతాలాపన ఘనంగా నిర్వహించారు. తొలుత ఎస్ఐ మండలకేంద్రంలో ఉదయం 11:30గంటలకు సామూహిక గీతాలాపన ఉంటుందని డిజే ద్వారా ప్రజలకు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టి చయితన్య పరిచారు. విద్యార్థులు భారీ ర్యాలీలతో మండలకేంద్రానికి చేరుకున్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో మండలకేంద్రం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. వ్యాపారస్థులను సయితం ఎస్ఐ ప్రత్యేకంగా భాగస్వాములను చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..భారతదేశ చరిత్రకు ఆనవాళ్లుగా నిలిచే విధంగా ప్రభుత్వం స్వాతంత్ర్య వజ్రోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకొని, జాతీయతత్వాన్ని నలుదిశలా చాటాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పుల్ల రజిత, ఎంపిటీసీలు కటుకూరి పద్మ-నరేందర్, అనిల్, తాసీల్దార్ వేణుగోపాల్, కోఆప్షన్ సభ్యులు రాజ్ మహమ్మద్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు,













వ్యాపారస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవంతంగా క్రీడా పోటీలు





**భూపాలపల్లి, ఆగస్టు16, ప్రభాతవార్త**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బుర్ర సునిత ఆద్వర్యంలో పలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరు కాగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డికి లభించగా రెండవ బహుమతి అదనపు కలెక్టర్ దివాకర గెలుచుకున్నారు. ఈ సందర భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నిరంతరం పని ఒత్తిడిలో బిజిగా గడిపే అధికారులు, ప్రజాప్రతినిధులకు క్రీడల వలన మానసిక ఉల్లాసం ఏర్పడిందని అన్నారు. అనంతరం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ శోభారాణి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, డిపిఓ ఆశాలత, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు కటకం జనార్ధన్, బుర్ర రమేష్ పాల్గోన్నారు.

## వసుద ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణి

**చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో వసుద ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20వేల విలువైన నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వసుద ఫౌండేషన్ వరంగల్ జిల్లా ఇంచార్జి పింగిళి వెంకటరామిరెడ్డి, చిటికాల అర్చన ఆధ్వర్యంలో ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో 200ల మంది విద్యార్థులకు, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో 120 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను పేద విద్యార్థుల విద్యకు తమవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ పుస్తకాలను ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కాసాని రవి పంపిణి చేసినట్లు బాలాజీ రావు తెలిపారు. ఈ కార్యక్రమంల జడ్పిహెచ్ఎస్ ఉప్పరపల్లి పాఠశాల హెచ్ఎం కే.ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు ఉమారాణి, రమణారావు, శ్రీనివాస్,సంతోష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ కమిటీల రద్దు



*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త:*
ఇటీవల మహబూబాబాద్ నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటు పట్టణ యూత్ కాంగ్రెస్ కమిటీలను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశాల మేరకు రద్దు చేయడం జరిగిందని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి రమేష్ బాబు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డి నివాసంలో ఆయన మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర, జిల్లా అసెంబ్లీ అధ్యక్షుల సమక్షంలోనే మండల యూత్ కాంగ్రెస్ కమిటీలను వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రమాకాంత్ రెడ్డి, కొయ్యడ శ్రీను, గంధశిరి శ్రావణ్, చిర్రా సురేష్ కుమార్, దుపటి వినయ్, సాయితేజ, భాస్కర్, రాము, కమలేందర్, మధు, యాకూబ్, మహేందర్, సురేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక జాతీయ గీతాలాపన

*కురవి, ఆగస్టు 16, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని దేవస్థానం సెంటర్ వద్ద మండలాధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, వ్యాపారస్తులు మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి బండి వెంకట్ రెడ్డి తహశీల్దార్ ఇమ్మాన్యుయల్, ఎంపీడీవో సరస్వతి, ఎంపీవో పద్మ, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, ఎంపీటిసి చిన్నం భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమా పిచ్చి రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు తోట లాలయ్య, పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులపై టిఆర్ఎస్ దాడి అమానుషం

*గార్ల, ఆగస్టు16 ప్రభాతవార్త:*



బిజెపి నాయకులపై టిఆర్ఎస్ నాయకులు రాళ్ళదాఢికి పాల్పడటం అమానుషమని భారతీయ జనతాపార్టి మైనార్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి, స్థానికులు రావూక విమల్‌కుమార్‌జైన్ తీవ్రంగా ఖండించారు. పార్టి మండల అద్యక్షులు జస్వంత్ ఠాగూర్ ఆద్వర్యంలో నెహ్రూసెంటర్‌లో నిరసన చేపట్టారు. పాలకుర్తి నియోజకవర్గ దేవరుప్పులలో రాష్ట్రఅద్యక్షులు బండి సంజయ్, నాయకుల వాహనాలపై తెరాస మంత్రి ఎర్రబెల్లి ప్రోద్భలంతోనే టిఆర్ఎస్ గుండాలు రాళ్ళదాఢికి పాల్పడినారని ఆరోపించారు. మహిళానాయకురాలు అని చూడకుండా వారివాహనాలపై కూడ రాళ్ళతో దాఢి చేసి వాహనాలను ద్వంసం చేశారని. ఎన్ని ఆటంకాలకు పాల్పడినా సంగ్రామయాత్ర ఆగదన్నారు. దాఢులకు పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాగేంద్రబాబు. గూగుల్‌దేవా, మంగలి సందీప్, రాజశేఖర్, బుచ్చిబాబు, తదితరులున్నారు.

## జాతీయగీతం ఆలాపనతో దేశభక్తిని చాటారు

*గార్ల, ఆగస్టు16 ప్రభాతవార్త:*



మండలంలోని 20గ్రామపంచాయితీలలో మంగళవారం ఉదయం గం.11.30లకు ముువ్వన్నెల జెండాలను చేతభూని ప్రజలు జాతీయ గీతం ఆలపించి దేశభక్తిని చాటారు. మర్రిగూడెంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిడిఓ రవీందర్, తహశీల్దార్ ఈ.రాము, ఎస్సై బాణోత్ వెంకన్న, పోలీస్‌సిబ్బంది, నెహ్రూసెంటర్‌లో 70మీటర్ల పోడవైన జాతీయ జెండాతో మానవహారం నిర్వహించి సామూహిక జాతీయగీతాలాపన చేశారు. ఈకార్యక్రమంలో మూడ్ శివాజీచౌహాన్, కట్టెబోయిన శ్రీనివాస్, వడ్లమూడి దుర్గాప్రసాద్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గుండెబోయిన నాగమణి, వెంకటరెడ్డి, భూక్య నాగేశ్వరావు, పానుగంటి రాదాకృష్ణ, కందునూరి శ్రీనివాస్, గిన్నారపు మురళి తారకరామారావు, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మండల అధికారులు, ఉపాద్యాయ సంఘాల నాయకులు మాళోత్ శివనాయక్, వ్యాపారస్తులు, యువత, విద్యార్థులు, తదితరులున్నారు.

## హాస్టల్ వివరాలను తెలుసుకున్న నాయకులు



*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త:*
మండలంలోని కస్తూర్బా హాస్టల్‌ను ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపుడి అరుణ్‌కుమార్, మండలాధ్యక్షులు బిర్రు యుగంధర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో ఆడుకునే స్థలం లేక ఇబ్బంది పడుతున్నారని మరియు పిల్లలకు వంట వండేవారు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిబ్బంది లేక పూర్తి స్థాయిలో 200 మంది విద్యార్థులకు హాస్టల్‌లో కేవలం నలుగురు సిబ్బందితో భోజన వసతులు అవకతవకలు పడి అందించలేకపోతున్నారన్నారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి హాస్టల్‌కు సంబంధించిన పూర్తి సమస్యను పరిష్కరించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, ప్రేమ్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ గీతాలాపన



*కేసముద్రం, ఆగస్టు 16, ప్రభాతవార్త:*
సామూహిక జాతీయ గీతాలాపనను పురస్కరించుకొని మంగళవారం మండలంలోని గ్రామగ్రామాన చిన్నపిల్లల నుండి పెద్దవారు సైతం జాతీయ గీతాలాపనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఇనుగుర్తి గ్రామంలో వ్యవసాయం పని చేసుకుంటున్న రైతులు జాతీయ జెండాలతో జాతీయ గీతాలాపనను నిర్వహించుకున్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో సర్పంచ్ బట్టు శ్రీను, ఎంపీపి వోలం చంద్రమోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి నారాయణ రావు, ఎస్సై రమేష్ బాబు, తిరుపతి ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపనను నిర్వహించి తదుపరి వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయుల గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం ఎలా వచ్చింది, స్వాతంత్ర్యం కోసం ఎంతమంది ప్రాణాలర్పించారని, వారిత్యాగఫలమే ఈరోజు మనం అనుభవిస్తున్నామని, ఈ గీతాలాపనలో భాగంగా ప్రతి ఒక్కరికి మన జాతీయ జెండా గురించి దేశం కోసం వారు చేసిన సేవల గురించి ప్రజలకు తెలియచేయడం గురించి ఎంతో మహోత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టడం వలన ప్రతి ఒక్కరికి తెలియవచ్చిందన్నారు.

## గొల్లకురుముల పోరాటానికి సంపూర్ణ మద్దతు

*మహబూబాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం గొల్లకురుముల ఖాతాల్లోకి జమ చేయడం ద్వారా అవినీతికి తావుండదని ఆయా పార్టీల నాయకులు, గొల్లకురుముల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్‌లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి విడతగా అంతంత మాత్రంగానే గొర్రెలను పంపిణీ చేసిన ప్రభుత్వం రెండో విడతలో పంపిణీ చేస్తామని చెప్పి, ఇప్పటివరకు పంపిణీ చేయకుండా మధ్య దళారులు, పశువైద్యాధికారులు, గొర్రెల పంపిణీలో బాగుపడ్డారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గొల్లకురుములను ఆదుకోవాలని లేనియెడల వారి ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, టిడిపి, సిపిఎం, బిఎస్పీ, ఎంసిపిఐయు, పార్టీల జిల్లా రాష్ట్ర నాయకులు కొండపల్లి రాంచంద్రరావు, విజయ్‌కాంత్, కంచె వెంకన్న, కోడి శ్రీనివాస్, బీర అశోక్, సమ్మెట రాజమౌళి, ఐతం ఉపేందర్, యాదగిరి, సమ్మయ్య, హరిప్రసాద్, ఉప్పలయ్య, మల్లయ్య, సోమలింగం, కట్టయ్య, గోవింద్, రఘు, యలమల కిరణ్ మహేందర్, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా జాతీయ గీతాలాపన



*చిన్నగూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:*
స్వాతంత్రోద్యమంలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశభక్తిని చాటాలన్న లక్ష్యంతో గత కొన్ని రోజుల నుండి వివిధ రూపాలలో అనేక కార్యక్రమాలు చేపడుతుంది. మంగళవారం మండల కేంద్రంలోని దాశరధి సెంటర్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ వరప్రసాద్, ఎంపీడీవో కె. శ్యాంసుందర్, సర్పంచ్ కొమ్ము మల్లయ్య, ఎస్సై బి. రవికుమార్, ఆర్ఐ వెంకన్న, నాయకులు మూల మురళీధర్ రెడ్డి, వల్లూరి వెంకట్ రెడ్డి, మన్నెం చెన్నయ్య, అధికారులు, పాల్గొన్నారు.

## ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుందాం



*దంతాలపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త:*
స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ దేశానికి స్వతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని వరంగల్, ఖమ్మం, సూర్యాపేట వెళ్లే ప్రధాన జాతీయ రహదారి అంబేద్కర్ సెంటర్లో ప్రజాప్రతినిధులు, అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుష్మిత రవీందర్, ఎంపీటీసి యాకన్న, ఎంపీడీవో గోవిందరావు, తహశీల్దార్ కిషోర్ కుమార్, పంచాయితీ కార్యదర్శి అఫ్సర్ పాషా, ఎస్సై జగదీష్, రమేష్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక జాతీయ గీతాలాపన



*మరిపెడ, ఆగస్టు 16, ప్రభాతవార్త:*
భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. వివిధ కూడళ్లలోని పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు, యువకులు, ఉద్యోగులు, ప్రజలు ఎక్కడికక్కడే నిలుచొని సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. దీంతో ప్రధాన కూడళ్లన్ని సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, నాయకులు మహేందర్ రెడ్డి, అచ్యుతరావు, వెంకన్న, శిరీష, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో కేలోతు ధన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# కనివిని ఎరుగనిరీతిలో సామూహిక గీతాలపన

## ఉప్పొంగిన జాతీయ భావం

**నెల్లికుదురు,ఆగష్టు 16,ప్రభాతవార్త**

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75వసంతాలు పూరైన సందర్భంగా 'ఆజాదీ కా అమృత్' మహోత్సవ్ పేరుతో సంబురాలు నిర్వహించుకుంటున్న క్రమంలో,స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో బాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆగష్టు 16న సామూహిక జాతీయ గీతాలనకు పిలుపునిచ్చిన విషయం తెల్సిందే.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన సామూహిక జనగణమన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,స్థానిక వివిద శాఖల ప్రభుత్వ అధికారులు,వివిద గ్రామాల ప్రజల ప్రతినిధులు, అంగన్‌వాడీలు,మహిళా సంఘాలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు,విద్యార్థులు ఇలా నేను,మీరు అనే తారతమ్యం లేకుండా సమయానికి అక్కడే ఉన్న ప్రయాణీకులు,వాహన దారులు ఇలా వందలాది మంది పాల్గొనగా సరిగ్గా 11.30కి ఎక్కడివారు అక్కడే నిలపడి ఉప్పొంగిన జాతీయ భావంతో సామూహిక జనగణమన ఆలపించారు.కాగ కార్యక్రమం కోసం పోలీసు శాఖ ఎస్సై జితేందర్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు.స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, తహశీల్దార్ యోగేశ్వర్‌రావు, ఎంపిడిఓ శేషాద్రీ, వెలుగు ఏపిఎం ఉపేందర్,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, మునిగలవీడు సర్పంచ్ నల్లాని నవీన్‌రావు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, వేముల బాబ్జి, సంతోష్, సత్యనారాయణ, ఎమ్మార్పిఎస్ నాయకులు బిర్రు యాకయ్యలతోపాటు పలువురు నాయకులు, మహిళా సంఘాల మహిళలు,వివిద పాఠశాలల విద్యార్థులు, ఉపాద్యాయులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దవంగరలో

జాతి ఐక్యతను చాటే విధంగా మండలంలో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం విజయవంతంగా జరిగిందని తహశీల్దార్ రమేష్ బాబు తెలిపారు.భారత స్వాతంత్ర వజ్రోత్స వాలలో భాగంగా మంగళవారం ఉదయం 11.30నిమిసాలకు మండలంతో పాటు గ్రామగ్రామన సర్పంచ్,ఎంపిటిసిల ఆధ్వర్యంలో ఎక్కడి ప్రజలు అక్కడే ఉండి సామూహికంగా జాతీయ గీతాలాపన చేశారని ఆయన అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరాస్తాలో యంపిపి ఆదురు రాజేశ్వరి,జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయి, మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివద్ధి కమిటి చైర్మన్ రామయంద్రయ్య శర్మ, ఎంపటిసిలు శ్రీనివాస్, ఎంపిడివొ వెణుగోపాల్ రెడ్డి,ఉపాద్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.





# మండలాన్ని ప్రథమ స్థానంలో నిలుపాలి

**పెద్దవంగర,ఆగష్టు 16,ప్రభాతవార్త**

స్వతంత్ర వజ్రోత్సవాలు గ్రామాలలోని ప్రజలను,యువకులను,మహిళలను భాగస్వాములను చేసి వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య పిలుపునిచ్చారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులు,ఎంపిటిసిలు వారి గ్రామాల్లో ఉన్నా సమస్యలను సభలో అధికారుల దృష్టికి తీసుకోచ్చారు.సీజినల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సర్పంచులు పారిశుధ్ద్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆమె సూచించారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటి సంరక్షించాలని పేర్కోన్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా రియల్ ఏస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి అక్రమ దందా నడుపుతున్నారని ఆరోపించగా తమ దృష్టికి వచ్చిన వెంచర్ల్,లే అవుట్ పర్మిషన్ లేదని,వెంచర్ల చేసినచోట బోర్డులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెణుగోపాల్‌రెడ్డి, తహశీల్దదర్ రమేష్‌బాబు, ఎంపిటిసి శ్రీనివాస్,అనురాధ, విజయ, మండల కోఆప్షన్ మెంబర్ ముజీబుద్దిన్, హెల్త్ ఆఫీసర్ మేరజా, వ్యవసాయ అధికారి కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ యాకుబ్‌పాసా, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ మెట్టు రామ్, ఏపియం నరేంద్ర, ఇరిగేషన్ ఏఈ స్వాతి, ఏసిపిడివొ ఇందిరమ్మ, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.




# చదువుతో సమానంగా క్రీడల్లో రాణించాలి



**పెద్దవంగర,ఆగష్టు 16, ప్రభాతవార్త**

చదువుతో సమానంగా క్రీడల్లో రాణించాలని ఏస్సై రియాజ్ పాషా అన్నారు.మంగళవారం మండలంలోని పోలీస్ స్టేషన్‌లో తహశీల్దార్ రమేష్‌బాబు,సిఐ సత్యనారయణ చేతులమీదుగా క్రీడకారులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రోత్స వల్లో భాగంగా క్రీడకారులకు ప్రోత్స హించేందుకు క్రీడకారులకు టీషర్టులు,నెక్కర్లు అందించడం జరిగిందన్నారు.యువకులు చేడు వ్యసనాల వైపు మరలకుండా మంచి క్రీడా స్పూర్తితో పలు పోటిల్లో పాల్గోన్ని రాణించాలని యువకులను సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ,నాయకులు శ్రీరాం సంజయ్, లింగమూర్తి, అంజయ్య, వెంకటేశ్, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.

# రాభోయే తరాలకు వనసంపదను అందిద్దాం : ఎంపిపి



**నల్లబెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

రాభోయే భవిష్యత్ తరాలకు సంపదగా వన సంపదను అందించి ప్రకృతి సమతౌల్యతను కాపాడుకుందామని ఎంపిపి ఊద్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా డాక్టర్ పి.సుధాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెయ్యి పండ్ల మొక్కల పంపిణి కార్యక్రమానికి అనుగుణంగా మండలంలోని టాప్ గ్రోకలప తరువు క్యాంపెయిన్ అనే సందర్భంలో భాగంగా రుద్రగూడెం గ్రామం రహదారులకు ఇరుపక్కల పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి ఊద్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ ఎంపిపి మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతౌల్యత జరగాలంటే వృక్షసంపద పెంపొందించుకోవాలని తద్వారా పక్షులు, జంతువులకు ఉపయోగకరంగా ఆహారం అందేటట్లు చూడవచ్చని ఇందుకోసం పండ్ల మొక్కలను నాటి రాభోయే తరాలకు వన సంపదను అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు హింగ్లె రవీందర్‌రావు, స్థానిక సర్పంచ్ మల్లాడి విజయ, టిఆర్ఎస్ మండల అధ యక్షుడు బానోతు సారంగపాణి, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు కృష్ణంరాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజమొగిళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# బాదితుని ఇంటిని సందర్శంచిన ఎమ్మెల్యే



**నెల్లికుదురు,ఆగష్టు 16,ప్రభాతవార్త**

మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన కడారి ఉప్పలయ్యకు చెందిన ఇల్లు ఇటీవల విద్యుత్ ప్రమాధానికి గురై దగ్దమైంది.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ స్దానిక నాయకులతో కలిసి సంఘటన స్దలాన్ని పరిశీలించి,సంబందిత అధికారులతో మాట్లాడి బాదితుడు ఉప్పలయ్యకు ప్రభుత్వ పరంగా వచ్చే సహాయాన్ని తప్పకుండా అందచేస్తామని హామీ ఇచ్చి,తక్షణ సహాయంగా రూ.5వేలు అందచేశారు.అనంతరం కడారి లక్ష్మినర్సు అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండగా వారి ఇంటికి వెళ్ళి రూ.5వేలు ఆర్ధిక సహాయం అందచేశారు.అనంతరం దూడపాక యాకయ్య,జల్ల యాకయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శింఆచరు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్‌రెడ్డి,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆకుల జగ్గయ్య,స్థానిక సర్పంచ్ ఉబ్బని అనీల్,గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటాచారీ,సత్తయ్య,నితిన్,జంగ వంశీ యాదవ్,ఎడ్ల మహేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్ధి గాంధీ చరిత్ర తెలుసుకోవాలి



**పెద్దవంగర,ఆగష్టు 16,ప్రభాతవార్త**

గాంధీ జీవిత చరిత్రను ప్రతి విద్యార్ధి తెలుసుకోవాలని ఎంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య అన్నారు.మంగళవారం మండలంలోని గల్లకుంట,కొరిపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులతో కలసి గాంధీ చిత్రాన్ని విక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో బాగంగా పాఠశాల విద్యార్ధుల కోసం గాంధీ చిత్ర ప్రదర్శనలు చూపిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెణుగోపాల్‌రెడ్డి, ఏస్సై రియాజ్ పాషా,ఎంపిటిసిలు ఈరెంటి అనురాధ, బానోతు విజయసోమన్న, ఎర్ర సబితవెంకన్న, ప్రదానోపాద్యాయులు విజయ్‌కుమార్, మండల అధికార ప్రతినిధి సోమన్న నాయక్,ఏఎస్సై కుమారస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# బీసీసెల్ అధ్యక్షుడిగా కక్కెర్ల అశోక్‌గౌడ్

**నల్లబెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని మామిండ్ల వీరయ్యపల్లి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా కక్కెర్ల అశోక్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆదేశానుసారం, అదేవిధంగా బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి సూచనల మేరకు అశోక్‌ను ఎన్నిక చేయడం జరిగింద ఉపాధ్యక్షునిగా టెంకాయ నరేష్, ప్రధాన కార్యదర్శిగా ముప్పారపు నరేష్, కోశాధికారి బైరి అశోక్, సభ్యులు పులి పవన్‌లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్‌రెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్,గోనె రాజిరెడ్డి, గాదె సురేందర్‌రెడ్డి,నాయకులు కుమారస్వామి, కర్ణాకర్, బుజ్జిరెడ్డి, నర్సి రెడ్డి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఘణ్‌గోర్ భోగ్‌బండారో సంబురాలు

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘణ్‌గోర్, భోగ్‌బండారో కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో తీజ్ ఉత్సవాల నిర్వహణ కొరకు ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేయగా అందులో నిర్మించిన మంచెపై తీజ్ బుట్టలను భద్ర పరిచారు. ఉత్సవాలు ప్రారంభమైన నాటి నుండి గోధుమలతో ఉన్న బుట్టల్లో ప్రతి నిత్యం పవిత్రంగా తీసుకొచ్చిన నీటిని గంగాజలం పేరుతో చల్లుతున్న క్రమంలో గోధుమలు మొలకెత్తి ఈ వారం రోజుల్లో బుట్టల్లో ఏపుగా ఎదిగాయి. రోజుకొక కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో ఎనిమిదవ రోజు మంగళవారం స్థానికంగా ఉంటున్న టీచర్ బాలునాయక్ ఇంటి నుండి తమ తెగకు చెందిన పూర్వికుల ప్రతిమలను, జలాన్ని దప్పుచప్పుళ్లు, మహిళల సాంప్రదాయ నృత్యాలతో తీజ్ ఉత్సవ శిబిరం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అక్కడ సాధువులు, పూజారుల ఆధ్వర్యంలో పూజలు జరిపి, హోమం నిర్వహించి భోగ్‌బండారో, డమైలి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి ప్రతినిధులు భరత్‌నాయక్, ధర్మానాయక్, సురేష్‌నాయక్, గూడూరు పెసా కార్యదర్శి అయిలబోయిన సమ్మక్క, వాల్యానంద గురుస్వామి, సాధువు బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు నిమజ్జనం...**

తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన తీజ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 17న తీజ్ నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటి ప్రతినిధులు తెలిపారు. లంబాడ గిరిజనుకు అంత ప్రీతిపాత్రమైన తీజ్ పండుగను మండల వ్యాప్తంగా ఒకేరోజు, ఒకే చోట నిర్వహించాలన్న లక్ష్యం తో గత కొన్ని సంవత్సరాలుగా గూడూరులో ఈ వేడుకలు నిర్వహిస్తుండగా ఈ సంవత్సరం కూడా అదే తంతు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా వారం రోజుల క్రితం వేడుకలు ప్రారంభించగా ఈనెల 17 నాటికి తొమ్మిది రోజులు పూర్తి అవుతున్న క్రమంలో తీజ్‌లను పట్టణ శివారులోని పాకాలవాగులో ఘనంగా నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకలకు ఎంపి కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లతో పాటు లంబాడ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొననున్నట్లు తెలిపారు.



## సామూహిక జాతీయగీతాలాపన విజయవంతం

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా గూడూరులో మంగళవారం చేపట్టిన సామూహిక జాతీయగీతాలాపన కార్యక్రమం విజయవంతమైంది. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని జాతీయగీతాన్ని ఆలపించారు. ఆయా గ్రామాల పంచాయతి పాలకవర్గాలు, సిబ్బంది, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసారు. గూడూరులో బస్టాండ్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. నిర్దేశించిన సమయానికి అందరు అక్కడికి చేరుకోవాలని ఆరోజు ఉదయమే పట్టణంలో మైక్ అనౌన్స్‌మెంట్ చేసారు. ఈ క్రమంలో పట్టణ వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల నుండి పెద్దెత్తున విద్యార్థులు సెంటర్‌కు తరలివచ్చారు. పట్టణ పౌరులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, మహిళలతో సహా అక్కడికి చేరుకున్నారు. తొలుత విద్యార్థులను 75 అంకె ఆకారంలో సెంటర్‌లో కూర్చోపెట్టి వజ్రోత్సవ సంకేతాన్ని ప్రదర్శించారు. అనంతరం అక్కడున్న వారందరు వలయంగా ఏర్పడి 11.30 గంటలకు జాతీయగీతాలాపన చేపట్టారు. ఎస్ఐ సతీష్‌గౌడ్ నేతృత్వంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్ రమేష్‌నాయక్, ఎంపిటిసి కత్తి స్వామి, ఎక్సైజ్ సిఐ భిక్షపతి, సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, ఎపిఎం రవీందర్, పిహెచ్‌సి వైద్యాధికారి సాయినాథ్, పంచాయతి కార్యదర్శి భీమానాయక్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.



## గూడూరులో విఆర్ఎల ర్యాలీ

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండలంలోని విఆర్ఎలు మంగళవారం గూడూరులో ర్యాలీ నిర్వహించారు. విఆర్ఎల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా గూడూరులో కూడా విఆర్ఎలు చేపట్టిన రిలేదీక్షలు మంగళవారం నాటికి 23వ రోజుకు చేరుకున్నాయి. కాగా ఆరోజు తమ దీక్షా శిబిరం వద్ద వారు సామూహిక జాతీయగీతాలాపన చేపట్టిన అనంతరం తహసిల్ కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. తమ డిమాండ్లు వెంటనే పరిష్కరించలంటూ నినదించారు. ఈ సందర్భంగా విఆర్ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ దారావత్ జంకీలాల్ మాట్లాడుతూ 23 రోజులుగా సమ్మె చేస్తూ వివిధ రూపాల్లో ఆందోళనలు, నిరసనలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని, ఇదే విధంగా వ్యవహరిస్తే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని అన్నారు. సిఎం హామీ ఇచ్చిన విధంగా విఆర్ఎలకు పేస్కేలు వర్తింపజేస్తూ జిఓ జారీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల జెఎసి మండల ప్రతినిధులు పాల్గొన్నారు.




## పానుగోడులో దామెర నర్సయ్య వర్థంతి

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమ నాయకుడు, టిఆర్ఎస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ దివంగత దామెర నర్సయ్య మూడవ వర్ధంతిని ఆయన స్వగ్రామం పానుగోడులో మంగళవారం నిర్వహించారు. ఈమేరకు గ్రామంలో ఉన్న ఆయన విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్‌నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా టిఆర్ఎస్‌పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నలమాస వెంకన్న, టిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, మాలమహానాడు మండల అధ్యక్షుడు బెజ్జం రమేష్, స్టాలిన్, భిక్షపతి, రాములు, నర్సింహా, జంపయ్య, అశోక్ పాల్గొన్నారు.



## ఎక్సైజ్ అధికారులకు ప్రశంసాపత్రాలు

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

అంకితభావంతో విధులు నిర్వహిస్తు ఉత్తమ సేవలు అందించినందుకు గాను గూడూరు ఎక్సైజ్ సిఐ ఎస్.భిక్షపతితో పాటు మరో ఇద్దరికి ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. సిఐ భిక్షపతి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా మహబూబాబాద్‌లో ప్రశంసాపత్రం అందుకోగా హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్‌లు వరంగల్‌లో ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్‌రావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. కాగా గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌కు చెందిన సిఐ, హెచ్‌సి, పిసిలు ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం పట్ల ఎస్ఐ జయశ్రీతోపాటు సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.



## అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన మహిళకు సాయం

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఈనెల 15న విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో తన పూరిల్లు కోల్పోయిన వాసం దర్గమ్మకు విశ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ ఎల్లయ్య ఆధ్వర్యంలో బియ్యం అందజేయడంతో పాటు రూ.1000 ఆర్థికసాయమందించారు. అదే విధంగా మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో ఇటీవల కల్లెపెల్లి శ్రీనివాసు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి కూడా బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*గంగారం, ఆగస్టు 16, ప్రభాతవార్త*

మండలంలోని చింతగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ సూరయ్య భార్య చంద్రమ్మ ఇటీవల మృతి చెందగా బిజెపి మండల కమిటి ఆధ్వర్యంలో సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బియ్యంతో పాటు కొంత ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్ష, కార్యదర్శులు జనగాం వెంకన్న, శివరాంనాయక్‌లతో పాటు ఈక సురేష్, సంతోష్, సుమన్, రవి, సుధాకర్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

*గార్ల, ఆగస్టు16 (ప్రభాతవార్త):*

జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాలు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ హరీష్‌రాజ్ సూచనల మేరకు బుధవారం డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా సర్వలిన్స్ అధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం గం.9.30 నిర్వహించే రక్తదానశిబిరాన్ని ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారని పెర్కొన్నారు. డోర్నకల్ పరిధిలోని గార్ల, బయ్యారం, కురవి, మరిపెడ, దంతాలపల్లి, చిన్నగూడూరు మండలాల పరిధి ప్రజలు, యువత 15సంవత్సరాల నుండి 50సంవత్సరాల వయస్సున్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని సూచించారు. మీరు అందించే రక్తం మరో నిండుప్రాణాన్ని కాపాడుతుందని, రక్తదాతలుగా నిలవాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, యువతీ, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్డంతా ఇలా...ప్రయాణించేదెలా...!?

## పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు... వాహనదారుల అవస్థలు





**గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

ఆర్అండ్‌బి అధికారుల పట్టింపులేని ధోరణికి ఇది మరోఉదాహరణ. రోడ్డంతా గుంతలమయమైనా, రోడ్డుకు చెట్లు అడ్డంగా ఒరిగినా పట్టించుకునే పరిస్థితి లేక ఇబ్బందులు పడడం ఆమార్గంలో ప్రయాణించే వారి వంతవుతున్నది. రోడ్డు నిర్మాణం జరిగి సంవత్సరాలు గడుస్తున్నా, క్రమంగా శిథిలదశకు చేరుతున్నా ఈ రోడ్డు దుస్థితిని పటి ్టంచుకున్నవారే లేరు. దాదాపు పన్నెండు సంవత్సరాల క్రితం గూడూరు, లైన్‌తండా, భీమునిపాదం, కొమ్ములవంచ, సీతానాగారం మీదుగా భూపతిపేట వరకు రూ.10 కోట్లు వెచ్చించి బిటి రోడ్డు నిర్మించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అధికారులు తిరిగి ఆ రోడ్డు ముఖాన చూసిన పాపాన పోలేదంటే అతిశయోక్తి కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రముఖ దర్శనీయ ప్రాంతంగా ఉన్న భీమునిపాదం జలపాతం ఉన్న ప్రాంతానికి సందర్శకులు వెళ్ళేందుకు ఉపయోగించే మార్గం కూడా ఇదే. ప్రతి నిత్యం అనేక వాహనాలు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తుంటాయి. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు క్రమంగా గుంతలమయమవుతుండగా ప్యాచ్ వర్ ్కలు కూడా చేయని పరిస్థితి ఉందని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. గూడూరు-లైన్‌తండా మధ్యన, వంపుతండా సమీపంలో అదే విధంగా భీమునిపాదం- కొమ్ములవంచ గ్రామాల మధ్య రోడ్డు మరీ అధ్వాన్నంగా తయారైంది. ద్విచక్రవాహనాలు కూడా వెళ్లలేని విధంగా రోడ్డు ఆయా ప్రాంతాల్లో ప్రమాదకరంగా తయారైంది. కొమ్ములవంచ దగ్గర నెల రోజుల క్రితం పడిన బుంగ రోజురోజుకు పెద్దదవుతున్నదే తప్ప దానికి మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూసే విశయంలో అధికారులు పట్టింపులేని ధోరణి ప్రదర్శిస్తున్నారు. గూడూరు సమీపంలోకూడా లైన్‌తండాకు వెళ్లే రహదారి పూరి ్తగా గతుకుల మయమవడమే కాకుండా పలుచోట్ల గోతులు కూడా పడ్డాయి. ఇటీవల వర్షాలకు ఒక చోట రోడ్డుపైకి చెట్టు ఒరగడం వల్ల సగం రోడ్డు మాత్రమే ఉపయోగించే పరిస్థితి ఉంది. వర్షాల కారణంగా భీమునిపాదం జలపాతం ఉధృతంగా జాలువారుతుండడంతో సందర్శకులు పెద్ద సంఖ్యలో ప్రతినిత్యం ఈ ప్రాంతానికి ఇదే మార్గంలో వెళుతున్నారు. కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలపై వస్తున్న సందర్శకులు రోడ్డు దుస్థితిని చూసి దుమ్మెత్తిపోస్తున్నారు. ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులను భూపతిపేట, సీతానాగారం నుండి తీసుకువెళ్లే బస్సు కూడా ఈ మార్గంలోనే నిత్యం నడుస్తున్నది. అక్కడక్కడ ప్రమాదకరంగా మారిన ఈ రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు.

# స్వాతంత్రోద్యమ మహనీయులను స్మరించుకోవాలి

## మంత్రి సత్యవతి రాథోడ్



**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**

దేశ వ్యాప్తంగా 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలను జరుపుకుంటున్నామని అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు వారాల పాటు రోజుకోవిధంగా వజ్రోత్సవ కార్యక్రమాలు చేపట్టి అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు మమేకమై స్వతంత్రోద్యమంలో పాల్గొన్న మహనీయులను స్మరించుకోవాలని రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి మంత్రి మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను, స్ఫూర్తిని యువత ప్రజల్లోకి తీసుకెళ్లి భావితరాలకు స్వాతంత్ర్య ఫలాలు అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, ఆర్డీవో కొమురయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థ పటిష్టత

**పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ**

**పీఆర్టీయుటిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి**

**టీచర్లు ఎంఈఓలు, సెక్టోరియల్ అధికారుల కృషి ఫలితమే**

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని**





**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలో విద్యాశాఖను పటిష్టపరుస్తున్న డీఈఓ జి. పాణినితో పాటు మరికొంత మంది జిల్లా స్థాయి కో ఆర్డినేటర్లను పంచాయతీ రాజ్ ఉపాధాయ సంఘం ములుగు జిల్లా శాఖ అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి వేం యాకుబ్ రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బొకేలు అందించి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వజ్రోత్సవాల్లో భాగంగా ప్రభుత ్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ములుగు జిల్లా శాఖలో పలువురిని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా సెక్టోరియల్ అధికారి 2 బద్దం సుదర్శన్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి 3 జి.రమాదేవి, డిఎస్ఓ ఏ. జయదేవ్, డీసీఈబి సెక్రటరీ విజయమ్మ, ఎంఈఓలు అనంతుల సురేందర్, గొంది దివాకర్, సామల శ్రీనివాస్, ఎఎస్‌సి అర్శం రాజు, డీసీఈబి అసిస్టెంట్ సెక్రటరీ విక్రం రాజులను ఎంపిక చేయగా, ప్రభుత ్వ విప్ ప్రభాకర్ రావు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పీఆర్టీయుటిఎస్ ములుగు జిల్లా శాఖ అవార్డు గ్రహీతలను ఘనంగా సనా ్మనించారు. ఈ సందర్భంగా పీఆర్టీయుటిఎస్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సత్యనారాయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడి ములుగు జిల్లాలో దళిత గిరిజనులు, నిరుపేదలు ఎక్కువగా ఉన్నారని, వారికి డీఈఓ ఆధ్వర్యంలో ఉత్తమ బోధన అందించి 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలోనే 5వ స్థానం సాదించామని ఆయన తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో మరింత కష్టపడి రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాలని ఆయన కోరారు. పీఆర్టీయుటిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి వేం యాకూబ్ రెడి ్డ మాట్లాడుతూ డీఈఓ, సెక్టోరియల్ అధికారులు, ఎంఈఓలు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ములుగు జిల్లాలోనే విద్యాశాఖకు ప్రత్యేక గుర్ ్తంపు వచ్చిందని తెలిపారు. ప్రధాన సన్మాన గ్రహీత డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ అవార్డు నాది కాదని ఉపాధ్యాయులందరి కృషి ఫలితమని ఆయన అన్నారు. మనందరం సమన్వయంతో కలిసి పనిచేసి జిల్లాలోని నిరుపేద పిల్లలకు మంచి బోధన చేసి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని డీఈఓ కోరారు. నాకు వచ్చిన అవార్డులు, ఈ సన్మానంతో రానున్న రోజుల్లో మరింత బాధ్యత పెరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు సంఘం నాయకులు నాగేశ్వర్ రావు, రమేష్, ధర్మయ్య, అన్నపూర్ణ, ప్రమీల, సలేంద్రం, ముకుంద రెడ్డి, ప్రవీణ్, శ్రీరంగం, ప్రభాకర్, మల్లయ్య, తులసీ రాం, కిషోర్, డీఈఓ కార్యాలయం ఏఎస్ఓ సాంబయ్య, రామన్నగూడెం ఇంచార్జీ హె.ఎం సూర్యనారాయణ, డీఈఓ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్, నగర మేయర్, జడ్పీ చైర్మన్



**పోచమ్మమైదానం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో అడుగడుగునా దేశభక్తి భావన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజలందరిలో మేల్కొలిపే విధంగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం సీకేఎం కళాశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమాల్లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. డివిజన్లలోని కార్పొరేటర్ల నేతృత్వంలో నిర్వహించిన జాతీయ గీతాలాపన కార్యక్రమాల్లో అధిక సంఖ్యలోయువతీ యువకులు, విద్యార్థులు,చిన్నారులు, ప్రజలు పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా యువత అత్యధిక సంఖ్యలో పాల్గొని భారత దేశ ఔన్నత్యాన్ని, ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహానుభావులు, త్యాగమూర్తులు తమ ప్రాణాలను త్యాగం చేసి మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని అందించారని వారిని స్మరించుకోవడం మన అదృష్టమని వారు తెలిపారు. ఈ సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి సురేష్ కుమార్ జోషి, కావటి కవిత రాజుయాదవ్, తహశీల్దార్ సత్యపాల్ రెడ్డి, బల్దియా ఉన్నతాధికారులు, ఇతర అధికారులతో కలిసి గీతాలాపన చేశారు.

# స్వాతంత్ర్య పోరాటంలో కవుల పాత్ర, రచనలు వెలకట్టలేనివి



**జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**మహబూబాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

ప్రజలను మమేకం చేస్తూ స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉద్యమాల వైపు తీసుకువెళ్లడంలో కవుల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో నిర్వహించిన కవి సమ్మేళనంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ కవిగాంచని చోట రవి కాలేదని, కవి లేనిదే ప్రపంచ చరిత్రకు ఆనవాలు లేవని వరంగల్ ప్రాంతవాసి కాళోజి నారాయణరావు చెప్పిన విధంగా ఒక సిరా చుక్క వెయ్యి మందిలో ఆలోచనను రేకెత్తిస్తుందన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో గొప్ప రచనలు చేసిన కవులు, కళాకారులు తొలిదశ, మలిదశ ఉద్యమంలో వారు చేసిన రచనలు స్ఫూర్తిదాయకమని, వెలకట్టలేనివని వాటిని రాబోతున్న సమాజానికి అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు అబ్దుల్ హై, సూర్యనారాయణ, డా॥ సుధాకర్, నర్సింగరావు, రమేష్, సోమయ్య, తహశీల్దార్ నాగభవాని, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, ప్రజాప్రతినిధులు, కవులు, కళాకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**బచ్చన్నపేట, ఆగస్టు16, ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండల సర్వసభ్యసమావేశం బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించుటకు ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17న బుధవారం ఉదయం 11గంటలకుజరిగే మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిదులు, పలుశాఖల సంబంధిత అధికారులు విధిగా సకాలంలో హాజరుకావాలని కోరారు. వీరివెంట ఎంపీడీవో రఘురామకృష్ణ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు ఉన్నారు.